


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర
# రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAMUDHRA
RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | మంగళవారం | 7.04.2026 | సంపుటి: 3 | సంచిక: 66 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | TUESDAY | 7.04.2026 | V0LUME : 3 | ISSUE : 66 | PAGES: 8 | COST: 2/- |



విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575






## ఏమి చేసినా
# ప్రజల కోసమే
## అభివృద్ధిలో అందరినీ కలుపుకునిపోతాం

- మా ఎమ్మెల్యేలు లేరని పనులను ఆపం
- ప్రజలను ఇబ్బంది పెట్టడం మా అభిమతం కాదు
- భట్టి నాటి 'పీపుల్స్ మార్చ్' హామీల అమలు షురూ
- ఆదిలాబాద్ జిల్లాలో రూ.614 కోట్ల పనులు
- ఎయిర్ పోర్టు తెస్తున్నాం పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం
- పిప్రి 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' సభలో సీఎం రేవంత్

**ఆదిలాబాద్, రాజముద్ర న్యూస్:**

జల్ జంగల్ నినాదంతో పోరాట స్ఫూర్తిని చాటిన కొమురం భీమ్ గడ్డ ఇది.. అభివృద్ధికి నోచుకోని ఆదిలాబాద్‌ను పాలమూరు జిల్లాతో సమానంగా అభివృద్ధి చేయాలని ప్రేంసాగర్ రావు అనేవారు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ఎన్నికల ముందు భట్టి విక్రమార్క నిర్వహించిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు నిండిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్రిలో సోమవారం జరిగిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. పీసీసీ అధ్యక్షుడిగా నిర్మల్‌లో నిరసన తెలిపినా, ఇంద్రవెల్లిలో దండోరా పెట్టినా, భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నిర్వహించినా ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే అని తెలిపారు. ధైర్యం భయంగా

మిగతా 2వ పేజీలో..

### రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునర్నిర్మాణం

- ఆధునికీకరణ పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన
- ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహణ
- మనవడికి అక్షరాభ్యాసం చేయించిన సీఎం



2

### అంతర్జాతీయ ప్రమాణాలతో గచ్చిబౌలి స్టేడియం

క్రీడల్లో దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలి

స్పోర్ట్స్ హబ్ బోర్డు సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

2

### ఐక్యతతో పార్టీ గెలుపునకు కృషిచేయాలి

- త్రిస్సూర్ జిల్లాల్లో మంత్రి శ్రీధర్‌బాబు సుడిగాలి ప్రచారం

3



### గజ్వేల్ బంద్ ప్రశాంతం

కేసీఆర్ కార్యాలయంపై దాడికి నిరసన

3



### బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

మాజీ ఐపిఎస్ డీటీ నాయక్‌తో కవిత భేటీ

3



## ఫుడ్ సేఫ్టీ అందరి బాధ్యత

- అవేర్‌నెస్ వాకథాన్‌లో మంత్రి దామోదర్

**హైదరాబాద్,ఏప్రిల్ 6:**

ఫుడ్ సేఫ్టీ అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ఆహార ఉత్పత్తిదారులు, వ్యాపారులు, వినియోగదారులందరి సమష్టి బాధ్యత అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ అవేర్‌నెస్ వాకథాన్‌లో సోమవారం పాల్గొన్న ఆయన జల విహార్ వద్ద జెండా ఊపి వాక్‌ను ప్రారంభించారు. హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో వాకథాన్ ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం చిన్నవి, పెద్దవి కలిపి

మిగతా 3వ పేజీలో..

## అంతరాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

- ఇక్కడ సభ సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన
- రూ.1238 కోట్ల పనులకు శంకుస్థాపన చేశాం
- ప్రజలే కేంద్రంగా మా పాలన
- ప్రజల ఆలోచనే మా విధానం
- పిప్రి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి

3



## పాత బస్తీని మజ్లిస్‌కు రాసిచ్చారా

- దౌర్జన్యాలు, దొంగతనాలకి అనుమతిచ్చారా?
- అధికారులు, పోలీసులపై దాడి చేస్తున్నా చర్యలు తీసుకోరేం
- మీ చేతగానితనానికి నిదర్శనం ఇదే
- కాంగ్రెస్ పాలనలో హిందువులకు రక్షణ లేదు
- పాత బస్తీనే అభివృద్ధి చేయలేరు..
- ఆదిలాబాద్ అభివృద్ధి ఓ జోక్
- సీఎం రేవంత్‌పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి



2



### బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

- మాజీ ఐపిఎస్ డీటీ నాయక్‌తో కవిత భేటీ
- పార్టీ భవిష్యత్ ప్రణాళికలపై కూలంకశంగా చర్చ




### ఉద్యోగాల సృష్టికర్తలుగా ఎదగాలి

- డిజిటల్, మౌలిక సదుపాయాల్లో భారత్ అద్భుత ప్రగతి
- ఏఐతో ఉద్యోగాలకు ముప్పు
- కొలంబియా బిజినెస్ స్కూల్ చర్చా గోష్ఠిలో కేటీఆర్

2

## సామాన్య కార్యకర్తలే బలగం

- బీజేపీ ఆవిర్భావ దిన వేడుకల్లో రామచందర్ రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 6:**

కోట్లాదిమంది కార్యకర్తల నిస్వార్థ త్యాగం, అంకితభావం వల్లే బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందని పార్టీ

మిగతా 3వ పేజీలో..





3

కోహెడ మార్కెట్ భూమిపై

## రేవంత్ రెడ్డి కన్ను

- రూ.3 వేల కోట్ల భూమిని అనుయాయులకు కట్టబెట్టే కుట్ర
- పండ్ల మార్కెట్ సందర్శనలో మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం

### ఇరాన్ కు మరో కోలుకోలేని దెబ్బ

4



### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 140 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 167 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 242 (కిలో) |
| స్కిన్ లెస్ | 276 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹62

### అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

- సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక



3

## అంతర్జాతీయ ప్రమాణాలతో గచ్చిబౌలి స్టేడియం

- క్రీడల్లో దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలి
- స్పోర్ట్స్ హబ్ బోర్డు సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 6 :

తెలంగాణను గ్లోబల్ స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో ముఖ్యమంత్రి నేతృత్వంలో స్పోర్ట్స్ హబ్ బోర్డు సమావేశం జరిగింది. గచ్చిబౌలి స్టేడియం అభివృద్ధికి సంబంధించి మాస్టర్ ప్లాన్‌పై సభ్యులతో ముఖ్యమంత్రి చర్చించారు. అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలకు హైదరాబాద్ గమ్యస్థానంగా ఉండేలా సమీకృత క్రీడా కేంద్రంగా గచ్చిబౌలి స్టేడియంను అభివృద్ధి చేయాలని సూచించారు. ఇండోర్, ఔట్ డోర్ స్టేడియం, శిక్షణ పొందేందుకు అత్యాధునిక ప్రపంచస్థాయి మౌలిక వసతులతో గచ్చిబౌలి స్టేడియంను తీర్చిదిద్దాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ స్టేడియం నిర్మించాలన్నారు. అన్ని రకాల క్రీడలకు శిక్షణ అందించేలా శిక్షణ కేంద్రాలను నిర్మించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను బోర్డు సభ్యులకు వివరించారు. సీఎస్ఆర్ నిధులతో గచ్చిబౌలి స్టేడియంను అత్యద్భుతంగా అభివృద్ధి చేసేందుకు వ్యాపారవేత్తలు ముందుకు రావాలని కోరారు. దేశంలోనే బెస్ట్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని ముఖ్యమంత్రి అన్నారు. స్టేడియం అభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టే వారికి అవసరమైతే వారి బ్రాండింగ్‌ను ప్రోత్సహించుకునే అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. క్రీడల్లో హైదరాబాద్‌ను దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలన్నారు. జూన్ 2లోగా ఇందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో హెలిప్యాడ్ సహా అన్ని ప్రపంచస్థాయి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎయిర్ పోర్టు నుంచి క్రీడాకారులు నేరుగా హెలికాప్టర్‌లో స్టేడియంకు చేరుకునేలా ఏర్పాట్లు ఉండాలంటూ భవిష్యత్తులో స్టేడియం నిర్వహణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ముందుగానే ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటికే స్టేడియం అభివృద్ధికి సంబంధించి ఆర్కిటెక్చర్‌ను నియమించామని, అభివృద్ధిపై బోర్డుకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. దీర్ఘకాలంలో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సమావేశంలో స్పోర్ట్స్ హబ్ సభ్యులు కొణిదెల ఉపాసన, కావ్య మారన్, సంజీవ్ గోయెంకా, సి.శశిధర్, క్రీడా శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎండీ సోనీ బాలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునర్నిర్మాణం

నిర్మల్/ఆదిలాబాద్, ఏప్రిల్ 6:

నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. తర్వాత ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. రూ.225 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని పునరభివృద్ధి చేసేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఈ ప్లాన్‌లో ఆలయ రీడెవలప్‌మెంట్ నమూనాలోని ఒక భాగాన్ని ప్రభుత్వం ఆదివారం విడుదల చేసింది. దక్షిణ భారత దేశంలోని ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయం.. అక్షరాభాస్యాలకు ఆలవాలమైన క్షేత్రం పునఃనిర్మాణంతో కొత్త శోభను సంతరించుకోబోతోంది. వేద వ్యాస మహర్షితో ప్రతిష్టతమైన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకనుగుణంగా సమున్నతమైన రాజగోపురం, కోనేరు, ఉత్తర ద్వారం అభివృద్ధి.. ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టకోనుంది. వేల ఏళ్ల ఘన చరిత్ర గల్గిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్లను కేటాయించింది. పునః నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దక్షిణ గంగగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువై ఉన్నారు.. కురుక్షేత్ర యుద్ధానంతరం ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారని ప్రశస్తి. ఆ సమయంలో స్వయంగా ఆయనే గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహాలక్ష్మి, మహాకాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్టించారనేది స్థల పురాణం. అలా ముగ్గురమ్మల కొలువైన క్షేత్రంగా బాసర ప్రసిద్ధి చెందింది. జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రాచీన ఆలయం కావడం.. ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగినట్లు అభివృద్ధి పనులు చేపట్టపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బాసర ఆలయ పునఃనిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు. గర్భాలయం, అర్ధ మండపం, రాజగోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు.. వారి సూచనలకనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. భక్తుల సంఖ్య.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఉత్తరం వైపు 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఆలయంలో ప్రతి నిర్మాణాన్ని శిలలతో చేపట్టనున్నారు. 6 వేల మంది భక్తులకు అన్ని వసతులతో 70 వేల చదరపు అడుగులతో క్యూ కాంప్లెక్స్‌లు, 200 మంది ఏకకాలంలో కూర్చొని ధ్యానం చేసుకునేలా ధ్యాన మందిరం, 20 వేల చదరపు అడుగుల వైశాల్యంతో వంటశాల, భోజన శాలలు, ప్రసాద పంపిణీ కేంద్రం, ఈశాన్య దిక్కున కోనేరు తూర్పు దిక్కున ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా అద్భుతమైన తోరణాలు, సమాచార కేంద్రం, దేవాలయానికి ఉత్తర, తూర్పు దిక్కుల్లో రోడ్ల అభివృద్ధి, దేవాలయం నుంచి ఆవతలి వైపు వెళ్లేందుకు అండర్ పాస్, ఆవతలి వైపున సోలార్ రూఫ్‌టాప్‌తో వాహనాల పార్కింగ్, దేవాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన మొక్కలతో పుష్పవనం పనులు చేపట్టనున్నారు. ఆలయ ప్రాంగణం ఆవల హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.. భవిష్యత్‌లో ఆలయం వెనుక భాగం భారీ వృక్షాలతో ఆలరారేలా మొక్కలు నాటనున్నారు.. గోదావరి నది పుష్కరాలు వచ్చే ఏడాది జూన్ లో ప్రారంభంకానున్నాయి. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలకు బాసర గోదావరి తీరానికి చేరకుంటారు. వారికి అవసరమైన అన్ని వసతులు ప్రస్తుత మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా చేపట్ట నున్నారు. ఏ ఒక్క భక్తుడు ఇబ్బంది పడకుండా అదే సమయంలో ఆలయ సంప్రదాయాలు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

*ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా*

గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు.

# ఏమి చేసినా ప్రజల కోసమే
# అభివృద్ధిలో అందరినీ కలుపుకునిపోతాం

మొదటిపేజీ తరువాయి

మారి.. భయం పోరాటంగా మారి ఉక్కు సంకల్పంతో ఆనాడు పోరాటం కొనసాగించాం ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చామన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అభివృద్ధి విషయంలో అందరినీ కలుపుకుని ముందుకు వెళతాం.. అందుకే పార్టీలకతీతంగా ఈ సభలకు ఆహ్వానించామన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో ఇలాంటి సంప్రదాయం ఎప్పుడైనా చూశారా అంటూ ఈ సంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించాలి.. అభివృద్ధికి కలిసి వచ్చిన మిత్రులకు అభినందనలు తెలియజేస్తున్నా అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు చేశామని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తేనే అభివృద్ధి చేస్తామని మేం ఎప్పుడూ అనలేదు.. మేం పార్టీలు చూడలేదు.. ప్రజల కష్టాలు చూసి సంక్షేమ అమలు చేస్తున్నామని చెప్పారు. ఏనాడైనా గత ప్రభుత్వం ఇలాంటి ఆలోచనలు చేసిందా,సన్న బియ్యంతో పేదల కడుపు నింపాలని ఎప్పుడైనా ఆలోచన చేశారా అని నిలదీశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సన్న బియ్యం అందిస్తున్నామని, ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని, సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ఆడబిడ్డలను ప్రోత్సహిస్తున్నామని, మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్తత్తుల మార్కెటింగ్‌కు హైటెక్ సిటీలో షాపులను కేటాయించామని వివరించారు. ఈ వేదికగా మాట ఇస్తున్నా.. పెండింగ్‌లోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడమే కాదు.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామి హామీ ఇచ్చారు. ఆదిలాబాద్‌కు సాగు నీరు ఇచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత తమది అన్నారు. ఎర్ర బస్సు తిరగడమే కష్టమైన ఈ ప్రాంతంలో కేంద్రంతో మాట్లాడి ఎయిర్‌పోర్టు మంజూరు చేయించామని, త్వరలోనేళ్ల వీలైతే జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శిలాఫలకం వేసే బాధ్యత తీసుకుంటామని చెప్పారు.

**పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం**

ఆదిలాబాద్ ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, ఇందుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోందని తెలిపారు. ఆదిలాబాద్‌లో యూనివర్సిటీకి సంబంధించి భూసేకరణ చేపట్టామని, త్వరలోనే ఆదిలాబాద్‌లో యూనివర్సిటీ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తామరని, బాసర జ్ఞాన సరస్వతీ ఆలయ అభివృద్ధికి రూ.225 కోట్లు మంజూరు చేశామని, ఆలయ అభివృద్ధికి అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ప్రేంసాగర్ రావు అభ్యర్థన మేరకు గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, ఆదిలాబాద్ జిల్లాకు ఏమేం కావాలో అంచనాలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ప్రతీ రెండు నెలలకోసారి ఈ జిల్లాకు వస్తూనే ఉంటా.. నిధులు తెస్తూనే ఉంటాం అన్నారు. మేం పాలకులం కాదు... ప్రజల సేవకులం అన్నారు. అంతకుముందు పిప్రికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖలకు ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ముందు తన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇచ్చిన హామీల అమలుకు సంబంధించిన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నాడు భట్టి పాదయాత్రలో ఇండ్లు లేవని, ఆర్థిక భరోసా లేదని ఎందరో తమ బాధలు చెప్పుకున్నారు. వారందరికీ నేడు ఇండ్లు, రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థిక భరోసాకు ప్రభుత్వం బాటలు వేసింది.



**శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

విక్రమార్క నాడు ఇచ్చిన హామీలకు సంబంధించి రూ.614 కోట్ల వ్యయం కాగల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, మంత్రులు. ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. జైనథ్ గ్రామంలో రూ.20 కోట్లతో నిర్మించిన మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల బాలుర భవనం, ఆదిలాబాద్ మున్సిపాలిటీలో రూ.20 కోట్లతో మైనారిటీ గురుకుల బాలికల విద్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. సిరికొండ నుంచి దస్నాపూర్, పిట్ట బంగారం మీదుగా ఇంద్రవెల్లి వరకు 13.46 కోట్లతో నిర్మించిన లాంగ్ స్పాన్ బ్రిడ్జిని ప్రారంభించారు. రూ.141.07 కోట్ల వ్యయం కాగల బోథ్ నియోజకవర్గంలోని బజార్ హత్నూర్ బోథ్, నేరడిగొండ, మండలాల్లోని పిప్పిరి ఎత్తిపోతల, తేజపూర్ ఎత్తిపోతల, బుగ్గారం ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేశారు. రూ.6.435 కోట్ల అంచనాలతో ఆదిలాబాద్ రూరల్ మండలం లాండసాంగి చెక్‌డ్యాం పనులకT శంకుస్థాపన, ఖానాపూర్ నియోజకవర్గం ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల్లోని ముత్నూర్ చిన్న ఎత్తిపోతల పథకం, చిక్మన్ వాగు ప్రాజెక్టు ఎడమ కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.200 కోట్ల అంచనాలతో బోథ్ నియోజకవర్గం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులకు, బోథ్ మండలం పొచ్చరలో రూ.42.15 కోట్లతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.20.40 కోట్లతో ఐటీడీఏ ఉట్నూరు పరిధిలో నాగోబా ఆలయ సుందరీకరణ పనులకు, రూ.15 కోట్లతో ఉట్నూరు మండలం లక్కారంలో ఐటీడీఏ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇచ్చోడ నుంచి డెడ్రా గ్రామం వరకు రూ.30 కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు, రూ.30 కోట్ల అంచనాలతో అదిలాబాద్ పురపాలక సంఘంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులకు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు శంకుస్థాపన చేశారు. రూ.9.45 కోట్లతో ఉత్తర విద్యుత్ కంపెనీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ అదిలాబాద్ పరిధిలో బోథ్ నియోజకవర్గంలోని తలమడుగు బోథ్, నేరేడుగొండ మండలాల్లోని 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం, కుచలాపూర్‌లో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం, ధనుర్‌బి 33/11 కేవీ విద్యుత్ కేంద్రం, కుట్టి ఉప కేంద్రాలకు, బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో పిప్పిరి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపనలు చేశారు. నిర్మల్ నియోజకవర్గంలో రూ.200 కోట్ల అంచనాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ పనులకు, రూ.205 కోట్ల అంచనాలతో బాసర ఆలయ అభివృద్ధికి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.11.76 కోట్లతో ఆసిఫాబాద్ జిల్లా కెరిమిరి మండలంలో కేసులగూడ గ్రామంలో అమ్మనమడుగు ప్రాజెక్టుకు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేసిన పత్రాలను పంపిణీ చేశారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండలం గోయగాం గ్రామానికి చెందిన మచ్చర్ల రేఖ, ఆదే హిరాణి, చునకర్ రాధా, కద్తాల రామయ్య, శంకర్, ఆనందరావు, ఇప్పా కిష్టాబాయ్, రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామ పంచాయతీకి చెందిన గుండేటి భాగ్యలక్ష్మి, గోట్ల రజిత, అఖిల సప్తక్క, ఆత్రం సరోజ, షేక్ మహిముద, జైపూర్ మండలం టేకుమట్లలోని గోనె పద్మ, కోల శారద, ఉరుగొండ పద్మ, మాటూరి లలితతోపాటు మరో పదిమందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పత్రాలను సీఎం, డిప్యూటీ సీఎం అందజేశారు. పాత మంచిర్యాల పట్టణంలో జ్యూస్ షాప్ నిర్వహిస్తున్న రాజేందర్‌కు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా మంజూరు చేసిన ప్రొసీడింగ్‌ను అందించారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి మంజూరు చేసిన ప్రొసీడింగ్‌ను అందించారు. ఉమ్మడి జిల్లాలోని 30,149 స్వయం సహాయక సంఘాలకు 202526సంవత్సరానికి వడ్డీ లేని రుణాలు రూ.53.50 కోట్ల చెక్కును పంపిణీ చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, పారదర్శకమైన పౌర సేవలు, విద్యా, వైద్యం, ఆరోగ్యం వంటి వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన ఐదు గ్రామ పంచాయతీలు పిప్రి, ముఖ్రా కే, నార్నూర్, ముత్నూరులకు భారతీయ నాణ్యత ప్రమాణాల సంస్థ ఐఎస్‌వో సర్టిఫికెట్‌కు అర్హత సాధించిన నేపథ్యంలో సర్పంచ్‌లకు సర్టిఫికెట్‌లను అందజేశారు. అలాగే కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ అందజేశారు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం సిర్గాపూర్‌లో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



## పాత బస్తీని మజ్లిస్‌కు రాసిచ్చారా

హైదరాబాద్,ఏప్రిల్ 6:

అక్రమ నిర్మాణాల కూల్చివేతకు వెళ్లిన జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసులపై దాడులకు తెగబడ్డ మజ్లిస్ నేతలను అరెస్టు చేయకపోవడంపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అక్రమ నిర్మాణాలు కూల్చినచోటే గంటల వ్యవధిలో మళ్లీ నిర్మాణాలు చేపట్టినా చేష్టలుడిగి చూడడం సిగ్గుచేటని విమర్శించారు. సీఎం గారూ.. పాత బస్తీని మజ్లిస్‌కు రాసిచ్చారా? వాళ్లు ఎవరిపైనైనా దాడులు, దౌర్జన్యాలు, దోపిడీలు, దొంగతనాలు చేసుకోవడానికి పర్మిషన్ ఇచ్చారా.. పాత బస్తీకి ఒక రూల్, ఇతర ప్రాంతాలకు మరో రూల్‌ను అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. హైకోర్టు సమీపంలోని మురళీధర్ ఆలయాన్ని సోమవారం సాయంత్రం సందర్శించిన బండి సంజ్YT అక్కడి బెంగాలీ కుటుంబాలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని మమతా బెనర్జీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. బంగ్లా చొరబాటుదారులతో దేశ భద్రతకు ముప్పు వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్ సరిహద్దుల్లో ఫెన్సింగ్ వేయనీయకుండా మమతా బెనర్జీ ప్రభుత్వం ఇబ్బందులు సృష్టిస్తోందన్నారు. దేశ భక్తులకు, దేశ ద్రోహులకు మధ్య జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు వేయించి గెలిపించాలని బెంగాలీ కుటుంబాలను అభ్యర్థించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, జె.సంగప్ప, పుల్లారావు యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉమామహేందర్, లంకల దీపక్ రెడ్డి తదితరులతో కలిసి బండి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో దాదాపు 60 వేల మంది బెంగాలీలు నివసిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడున్న వాళ్ల బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులతో మాట్లాడి బీజేపీకి ఓటేయించాలని కోరుతున్నామన్నారు. బీజేపీకి ఓటేయిస్తామని హైదరాబాద్‌లోని బెంగాలీ సమాజమంతా హామీ ఇచ్చిందన్నారు. బెంగాల్‌లో ఉండలేక చాలామంది బెంగాలీలు హైదరాబాద్ వచ్చి స్థిరపడ్డారన్నారు. అయితే పాత బస్తీలోనూ బెంగాలీ కుటుంబాలు ఉండలేని విధంగా పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2014 కంటే ముందే యూపీఏ పాలనలో బంగ్లాదేశ్, ఇతర దేశాల నుండి అక్రమంగా వేలమంది హైదరాబాద్‌కు వచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు రోహింగ్యాలకు రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చి రెడ్ కార్పెట్ పరిచారు. చొరబాటుదార్ల ఓట్లతో గెలవాలని బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విమర్శించారు. బీజేపీకి ఓటేసి దేశ భద్రతలో భాగస్వాములు కావాలని బెంగాల్ ప్రజలను కోరుతున్నానన్నారు. పాత బస్తీలో కొంతమంది బెంగాలీ కుటుంబాల పిల్లలను మజ్లిస్ గూండాలు డ్రగ్స్ ఎరవేసి లోబర్చుకునే ప్రయత్నం చేశారన్నారు. మజ్లిస్ గూండాల అరాచకాలకు పోలీసులూ వత్తాసు పలకడం సిగ్గు చేటన్నారు.నిది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగానితనానికి నిదర్శనమని, మజ్లిస్‌కు రేవంత్ రెడ్డి పూర్తిగా దాసోహమయ్యారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి సీఎంగా, హోం మంత్రిగా ఉన్నా ఏమీ చేయలేని అసమర్థుడిగా మిగిలారన్నారు. కాంగ్రెస్ పాలనలో హిందువులకు రక్షణ లేకుండా పోయింది. పాతబస్తీని అభివృద్ధి చేయడం చేతగాని సీఎం బాసరకు పోయి ఆదిలాబాద్‌ను వేల కోట్లతో అభివృద్ధి చేస్తాననడం పెద్ద జోక్. ఉపన్యాసాలకే రేవంత్ రెడ్డి పరిమితమయ్యారు. కేంద్రం పంచాయతీలకు నిధులిస్తున్నా గ్రామాలను ఎందుకు అబివృద్ధి చేయడం లేదని నిలదీశారు. పాత బస్తీలో అధికారులు, పోలీసులపై జరుగుతున్న దాడులపై సీఎం వెంటనే స్పందించాలన్నారు. లేనిపక్షంలో పాత బస్తీలో పరిస్థితులు అదుపు తప్పే ప్రమాదముందని బండి హెచ్చరించారు1

## ఉద్యోగాల సృష్టికర్తలుగ ఎదగాలి

- డిజిటల్, మౌలిక సదుపాయాల్లో భారత్ అద్భుత ప్రగతి
- ఏఐతో ఉద్యోగాలకు ముప్పు
- కొలంబియా బిజినెస్ స్కూల్ చర్చా గోష్ఠిలో కేటీఆర్




న్యూయార్క్, ఏప్రిల్ 6:

: భారతీయ యువత కేవలం ఉద్యోగాల కోసం వెతికేవారుగా కాకుండా, పారిశ్రామికవేత్తలుగా మారి ఉద్యోగాలను సృష్టించేవారుగా ఎదగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు పిలుపునిచ్చారు. అమెరికాలోని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన 'ఫైర్‌సైడ్ చాట్'లో ఆయన పాల్గొని ప్రసంగించారు. భారత్ ఆర్థిక గమనం, కృత్రిమ మేధ (ఏఐ), వ్యవస్థాపకత, మారుతున్న ఉద్యోగ రంగాలపై తన లోతైన విశ్లేషణలను విద్యార్థులతో పంచుకున్నారు. న్యూయార్క్ నగరంలోని కొలంబియా బిజినెస్ స్కూల్ వార్షిక సదస్సులో ప్రసంగించిన అనంతరం కేటీఆర్ ప్రత్యేక చర్చా గోష్ఠిలో పాల్గొన్నారు.ఐటి పారిశ్రామిక రంగాలు, భారతదేశ ప్రగతి, నిరుద్యోగం, యువత, గెలుపు ఓటముల వంటి అనేక అంశాల పైన తన అభిప్రాయాలను కేటీఆర్ పంచుకున్నారు. గడిచిన దశాబ్ద కాలంలో భారత్ భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని కేటీఆర్ పేర్కొన్నారు. 3జీ, 4జీ, 5జీ వంటి టెలికాం సాంకేతికతలను భారత్ ప్రపంచ దేశాల కంటే ముందుగానే అందిపుచ్చుకుందని గుర్తుచేశారు. అయితే, ఇప్పుడు భారత్ ఒక కీలక దశలో ఉందని, ఇతర దేశాల అభివృద్ధి నమూనాలను యథాతథంగా కాపీ కొట్టే పరిస్థితి లేదని, మనం సొంతంగా వినూత్నంగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పెను మార్పులు తీసుకురాబోతోందని కేటీఆర్ హెచ్చరించారు. "ఏఐ వల్ల రాబోయే రోజుల్లో మిలియన్ల కొద్దీ ఉద్యోగాలు ప్రభావితమవుతాయి. ఈ ముప్పు వాస్తవం మరియు చాలా దగ్గరలో ఉంది. ఈ మార్పును తట్టుకోవడానికి ప్రభుత్వాలు కానీ, సమాజం కానీ ఇంకా సిద్ధంగా లేవు," అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విప్లవాన్ని తట్టుకోవాలంటే యువత నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని , మారుతున్న కాలానికి అనుగుణంగా తమను తాము మలచుకోవాలని సూచించారు. తాజాగా ఒరాకిల్ సంస్థ భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించిన అంశాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.

స్టార్టప్ వ్యవస్థ గురించి మాట్లాడుతూ, హైదరాబాద్‌ను ఒక ఉదాహరణగా కేటీఆర్ చూపారు. ఇంక్యుబేటర్లు, కోవర్కింగ్ స్పేస్‌లు, మెంటార్ల ప్రోత్సాహం వల్లనే హైదరాబాద్ నుంచి అనేక 'యూనికార్న్' సంస్థలు పుట్టుకొచ్చాయని వివరించారు. దేశంలో వ్యవస్థాపకత పెరగాలంటే కేవలం పథకాలు ఉంటే సరిపోదని, ఒక పటిష్టమైన 'ఎకో సిస్టమ్' అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశంలో ఉన్న యువ జనాభా ఒక శక్తి అని, అయితే అదే సమయంలో అది ఒక సవాలు అని కేటీఆర్ పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే కేవలం అవకాశాలు కల్పిస్తే సరిపోదని, సరైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయాలని చెప్పారు. మౌలిక సదుపాయాలు, క్లీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) ద్వారా అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చని సూచించారు. పెద్దగా కలలు కనండి, చిన్న విజయాలకి ఎప్పుడూ సంతృప్తి చెందకండి అని పిలుపునిచ్చారు. జీవితంలో ఓటమికి భయపడవలసిన అవసరం లేదు అని, వైఫల్యం అనేది గెలుపు దిశగా సాగి ప్రయాణంలో ఒక భాగం మాత్రమే అని పూర్తినింపారు. ఆత్మవిశ్వాసం, పట్టుదల, ధైర్యంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోండి అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొలంబియా యూనివర్సిటీ విద్యార్థులు, మేధావులు, ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గజ్వేల్ బంద్ ప్రశాంతం

- **కేసీఆర్ కార్యాలయంపై దాడికి నిరసన**

**గజ్వేల్, , ఏప్రిల్ 6:**

గజ్వేల్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులను మూసివేశారు. ఆర్టీసీ బస్సులన్నీ డిపోకే పరిమితమయ్యాయి. దీంతో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. బంద్ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌కు దాడుల సమాచారం ఉందా లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు హామీలపై దృష్టి సారించాలని సూచించారు. హామీలను మరిచి ప్రతిపక్షాలపై దాడులు చేయడమేంటని ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా వారి ఆఫీసుల్లో మోదీ ఫొటో పెట్టారా అని నిలదీశారు. బీజేపీ ఎమ్మెల్యేల ఆఫీసుల్లోనూ సీఎం ఫొటో పెట్టిస్తారా అని ప్రశ్నించారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడికి నిరసనగా బీఆర్ఎస్ శ్రేణుల పిలుపు మేరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. బంద్‌లో భాగంగా ఆర్టీసీ డిపో ముందు బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో వంటేరు ప్రతాప్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు

## బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 6:**



ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవగా తాజాగా సోమవారం బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాదపూర్వకంగా వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పాటు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారిని తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.

## సామాన్య కార్యకర్తలే బలగం

**మొదటిపేజీ తరువాయి**



రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. అందుకు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఇది కేవలం సంబరాలు చేసుకునే రోజు మాత్రమే కాదని, దేశమే ప్రథమం అనే సిద్ధాంతం పట్ల నిబద్ధతను చాటుకునే గర్వకారణమైన రోజని పేర్కొన్నారు. సామాన్య కార్యకర్తలే బలగంగా, దేశ హితమే పరమావధిగా ప్రారంభమైన బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందని, నాడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయి వంటి మహనీయులు వేసిన పునాదులపై నేడు పార్టీ అప్రతిహతంగా దూసుకుపోతోందని అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల గొంతుకగా ప్రతీ కార్యకర్త పనిచేయాలన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దృఢమైన, స్వయం సమృద్ధమైన 'వికసిత్ భారత' నిర్మాణంలో ప్రతీ కార్యకర్త భాగస్వామి కావాలని రామచందర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జాతీయ నాయకుడు మురళీధర్ రావు, శాసనమండలి ఫ్లోర్ లీడర్ ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

**హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 06:**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్ ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

# అంతరాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

**ఆదిలాబాద్,ఏప్రిల్ 6:**

ఈ రాష్ట్రంలో పుట్టడం పెరగడం మా అదృష్టం అని ప్రజలు అనుకునే రీతిలో పాలన చేస్తున్నామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఎన్నికల ముందు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు సంబధించి సోమవారం జిల్లాలో పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గం పిప్రిలో జరిగిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఇక్కడ బహిరంగ ఏర్పాటు నా ఆలోచన కాదు.. ముఖ్యమంత్రి ఆలోచన అని చెప్పారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు సంబంధించి చర్చిస్తున్న క్రమంలో మనది ప్రజల ప్రభుత్వం.. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహిద్దాం.. పిప్రి నుంచి ఖమ్మం వరకు మీరు నడుస్తూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఉంటారు.. వారు చెప్పిన అనేక సమస్యలు విని ఉంటారు.. వాటికి సంబంధించిన పనులను వెంటనే మంజూరు చేసి అమలు చేయాల్సిన బాధ్యత మనపై ఉంది.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆ హామీలన్నీ అమలు చేసి నిజం చేద్దాం.. అదే నిజమైన ప్రజా పాలన' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారన్నారు. ఆనాడు మండుటెండల్లో నాతో నడిచి పాదయాత్రను విజయవంతం చేశారు.. ఈరోజు రూ.1238 కోట్ల విలువైన పనులు అన్నిటికీ సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని భట్టి విక్రమార్క చెబుతూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఒక రాజకీయ సభ కాదు.. ఆనాడు తాను ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధం ఈ సభ అని పేర్కొన్నారు. అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలు అనేక హామీలు ఇస్తాయి.. కానీ అధికారంలోకి రాగానే మర్చిపోతాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ కేబినెట్ తాము పాలకులం కాదు సేవకులం అనే భావనతో ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నామని తెలిపారు. అధికారం అంటే హోదా అని అధికారం అంటే పెత్తనం చేయడమే అనే ఆలోచన సీఎం రేవంత్ రెడ్డికి గాని, డిప్యూటీ సీఎంగా నాకు కానీ, తమ కేబినెట్ సభ్యులకు గానీ లేదు అన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలోనే 99% హామీలు అమలు చేసిన గొప్ప ప్రభుత్వం తమది అని¾ చెప్పారు. ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంతంలో నడుస్తున్నప్పుడు ఇల్లు లేదని, పదేళ్లుగా ఇల్లు కోసం గోడు వెళ్ళబోసుకుంటున్నామని అనేకమంది ఎన్నికల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.. ఓవైపు పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేతగా తాను పాదయాత్ర చేశాము. ఆనాడు మాతో గోడు వెళ్ళబోసుకున్న ఆడబిడ్డల మాటలను దృష్టిలో పెట్టుకొని అధికారంలోకి రాగానే రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం.. నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించి చిత్తశుద్ధిని చాటుకున్న ప్రభుత్వం తమది అని డిప్యూటీ సీఎం తెలిపారు. తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. నిన్న కూడా ప్రతి రైతు ఖాతాలో రైతు భరోసా నిధులు విడుదల చేశామని తెలిపారు.

*ప్రపంచంతో మన బిడ్డలు పోటీపడేలా యంగ్ ఇండియా స్కూల్స్*

రాష్ట్ర ప్రభుత్వానికి మానవీయ కోణం ఉంది. అంతరాలు లేని సమాజం నిర్మించాలన్న ఆలోచనతో ప్రపంచంతో మన బిడ్డలు పోటీపడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేశారు. ఒక్కో పాఠశాలను రూ.200 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో ఈ తరహా పాఠశాలలు లేవంటూ అన్ని వర్గాల పిల్లలను ఒకే దగ్గర చదివిస్తూ వసుదైక కుటుంబంగా రాష్ట్రం ఎదగాలన్నదే సీఎం ఆలోచన అని అన్నారు. ఈరోజు ఒక్కరోజే మూడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయడమే కాదు కొత్తగా అనేక పథకాలు అమలు చేస్తుంటే ఇతర రాష్ట్రాల నుంచి ఫోన్లు చేసి మీ రాష్ట్రంలో ఇన్ని పథకాలు ఎలా అమలు చేయగలుగుతున్నారని ఆశ్చర్యపోతూ అడుగుతున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇంటి పెద్దకు అనుకోని ప్రమాదం జరిగితే భరోసాగా నిలవాలన్న ఆలోచనతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఇందిరమ్మ ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని, ఆదిలాబాద్ లాంటి జిల్లాల్లో బిడ్డలు పాఠశాలకు వెళ్లాలంటే అర్ధాకలితో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు తలకెక్కని పరిస్థితి.. అందుకని రాష్ట్రంలోని ఏ బిడ్డా ఆకలితో బడికి వెళ్ళవద్దని భావించిన సీఎం ప్రతి బిడ్డకు బడికి రాగానే ఉదయం అల్పాహారంతోపాటు రాగిజావ లేదంటే పాలు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. అక్షరాన్ని ఆయుధంగా మార్చుకుని తన కుటుంబాన్ని కాదు రాష్ట్రాన్ని పైకి తెస్తారని విద్య కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంతో దూరం నుంచి ఎండలో పెద్ద సంఖ్యలో ప్రజలు సభకు తరలివచ్చారంటూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంగా తాను. కేబినెట్ సహచరులం అందరం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చాం.. పేదలు, రైతుల పరిస్థితి తెలిసిన వాళ్లం అని డిప్యూటీ సీఎం చెప్పారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగాలి.. ప్రజల ఆలోచన మా విధానం.. ప్రజల ఆలోచన మా ఎజెండా అని చెప్పారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో రాష్ట్రం పోటీ పడాలనేదే తమ కేబినెట్ ఆలోచన.. మాకు వ్యక్తిగత అజెండాలు లేవు అని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రం బాగుపడాలి.. మహిళలు, పేదలు బాగుపడాలి.. కోరి తెచ్చుకున్న తెలంగాణను ప్రజలే పాలించాలి.. ఫ్యూడల్స్ ద్వారా కాదు అని స్పష్టం చేశారు. అలాంటి ఈ ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవాలని ప్రజలకు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. పైసా పైసా పోగు చేస్తాం.. ప్రజలకే పంచుతాం అన్నారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం అన్నారు. ఈ సదర్భంగా సీఎం కప్ రెండో ఎడిషన్‌లో వివిధ క్రీడలలో ఆదిలాబాద్ జిల్లా 32 పత□కాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన నేపథ్యంలో క్రీడాకారులకు సీఎం రేవంత్‌రెడ్డి ట్రోఫీని అందజేశారు.

# ఫుడ్ సేఫ్టీ అందరి బాధ్యత

**మొదటిపేజీ తరువాయి**

సుమారు 1.41 లక్షల ఆహార వ్యాపార సంస్థలు ఉన్నాయని, వీటిలో 80 శాతం పట్టణ ప్రాంతాల్లోనే కేంద్రీకృతమై ఉండటం నగరాల్లో తినడానికి సిద్ధంగా, ప్రాసెస్డ్ ఆహార పదార్థాలకు ఉన్న అధిక డిమాండ్‌ను స్పష్టంగా తెలియజేస్తోందని అన్నారు. దురదృష్టవశాత్తూ ఈ పరిస్థితిని కొంతమంది దుర్వినియోగం చేస్తూ దాదాపు ప్రతీ ఆహార పదార్థంలో కల్తీకి పాల్పడుతున్నార న్నారు. ఉప్పు, పప్పులు, చింతపండు, చక్కెర, చాయ్ పత్తి.. ఇలా దేన్నీ వదలడం లేదని, ఇంకొంతమంది నాసిరకం నూనెలు, నాణ్యత లేని పదార్థాలతో ఆహారం తయారు చేసి విక్రయిస్తున్నారని, ఇలాంటి కల్తీ, నాసిరకం ఆహారం వినియోగం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ, నాసిరకం ఆహారం తిన్న ప్రజలు జీర్ణకోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, దీర్ఘకాలంలో మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల వ్యాధులు, అధిక బరువు వంటి సమస్యలకు కూడా కల్తీ, నాసిరకం ఆహారం కారణమవుతుందని వైద్యులు చెబుతున్నారని తెలిపారు. హైదరాబాద్‌తోపాటు తెలంగాణ అంతటా నాన్‌కమ్యూనికబుల్ వ్యాధులు పెరుగుతుండటానికి అనారోగ్యకర ఆహార అలవాట్లు ఒక ప్రధాన కారణంగా నిలుస్తున్నాయన్నారు. ఈ రోగాల వల్ల ప్రజలు శారీరకంగా ఇబ్బందిపడడంతో పాటు ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని, పరోక్షంగా ఇదంతా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, భవిష్యత్తులో తనిఖీలను మరింత కఠినతరం చేసి, ఎలాంటి రాజీ లేకుండా చర్యలు కొనసాగిస్తామని మంత్రి దామోదర స్పష్టం చేశారు. ఫుడ్ సేఫ్టీ అమలు వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, కొత్తగా 24 మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను నియమించామని, ఐదు మొబైల్ ఫుడ్ టెస్టింగ్ వాహనాలను రంగంలోకి దింపామని చెప్పారు. నిజామాబాద్, హన్మకొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో రూ.15 కోట్లతో మూడు కొత్త రీజినల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు ఫుడ్ సేఫ్టీ కోసం కూడా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం సంకల్పించారని తెలిపారు. శాస్త్రీయ అధ్యయనం అనంతరం త్వరలోనే కొత్త వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చి ఆహార కల్తీ కేటుగాళ్లపై పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పౌరుడికి సురక్షితమైన, పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.



అదే సమయంలో ఫుడ్ ఇండస్ట్రీ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూ పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, ఈ రంగం అభివృద్ధిని ప్రభుత్వం ప్రోత్సహిస్తూనే బాధ్యతతో కూడిన వృద్ధిని కూడా ఆశిస్తోందని అన్నారు. 'ఈట్ రైట్ స్టే హెల్తీ' అనే సందేశాన్ని అందరం ఆచరిద్దాం.. కలిసికట్టుగా ఆరోగ్య తెలంగాణ నిర్మించుకుందాం అని మంత్రి రాజనర్సింహ పిలుపునిచ్చారు. వెయ్యిమంది విద్యార్థులు, యువత జలవిహార్ నుంచి హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వరకూ ఉత్సాహంగా సాగిన ఫుడ్ సేఫ్టీ అవేర్‌నెస్ వాకథాన్‌టో ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సంగీత సత్యనారాయణ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, తదితరులతో కలిసి మంత్రి రాజనర్సింహ నడిచారు.





## ఐక్యతతో పార్టీ గెలుపునకు కృషిచేయాలి

- **త్రిస్సూర్ జిల్లాల్లో మంత్రి శ్రీధర్‌బాబు సుడిగాలి ప్రచారం**

**హైదరాబాద్, ఏప్రిల్ 6:**

శాసనసభ ఎన్నికలు జరుగుతున్న కేరళంలోని త్రిస్సూర్ జిల్లాలో సోమవారం తెలంగాణ ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. త్రిస్సూర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జోసెఫ్ తాజెట్‌తో కలిసి ఆయన రెండు రోజులుగా ఒల్లూర్, నట్టిక, కైపమంగలం, పుదుక్కాడ్, చలకుడి, కోడుంగల్లూర్, మనలూర్ తదితర అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులతో కలిసి ప్రచార కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. త్రిస్సూర్ జిల్లాలో 13 శాసనసభ నియోజకవర్గాలు ఉండగా 2021 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూడీఎఫ్ రెండు స్థానాలను మాత్రమే దక్కించుకుంది. ఈసారి అధికార ఎల్డీఎఫ్ తీవ్రస్థాయిలో ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో త్రిస్సూర్ జిల్లాలో కాంగ్రెస్ మెజారిటీ సీట్లను దక్కించుకునే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పగలంతా ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉంటున్న శ్రీధర్‌బాబు రాత్రి వేళ కాంగ్రెస్ సీనియర్ నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ గెలుపునకు అందరూ ఐకమత్యంగా కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం మహారాష్ట్రలోని పశ్చిమ నాగపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే, నాగపూర్ డీసీసీ అధ్యక్షుడైన వికాస్ ఠాక్రే శ్రీధర్‌బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ప్రచారం తీరుతెన్నులపై చర్చించారు.

# కోహెడ మార్కెట్ భూమిపై రేవంత్ రెడ్డి కన్ను

**కోహెడ, ఏప్రిల్ 6:**

ఈరోజు ఇక్కడికి రాజకీయాల కోసం రాలేదు.. రైతుల కోసం వచ్చాను.. ఈ సమస్య బీఆర్ఎస్ పార్టీదో కాంగ్రెస్ పార్టీదో కాదు ఇది రైతుల సమస్య అని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి .హరీష్‌రావు అన్నారు. కోహెడ పండ్ల మార్కెట్‌ను సోమవారం సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రైతుల కోసం పని చేయాలి.. దళారుల కోసం కాదు.. ఈ వేదిక నుండి సీఎం రేవంత్ రెడ్డిని, వ్యవసాయ శాఖ మంత్రిని కోరుతున్నా.. లక్షలాదిమంది రైతుల కోసం ఆలోచించండి తప్ప నలుగురైదుగురు దళారుల కోసం కాదు.. అని అన్నారు. గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్లో ట్రాఫిక్ తగ్గించడానికి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇక్కడ 200 ఎకరాల్లో ఈ మార్కెట్‌ను నిర్మించాలని ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. తాను మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నపుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తనతో కొట్లాడి రూ.10 కోట్లను ఫ్రూట్ మార్కెట్ కోసం చేసిన భూసేకరణలో భాగంగా ఇక్కడ రైతులకు ఇప్పించారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ఫ్రూట్ మార్కెట్ కట్టాలనుకుని 2020లో జీవో 11 ద్వారా ఈ మార్కెట్‌ను నోటిఫై చేశామని, జీవో 216 ప్రకారం రూ.350 కోట్ల డబ్బులను మార్కెట్ కోసం బ్యాంక్ అకౌంట్‌లో ఉంచామని హరీష్‌రావు వివరించారు. రూ.1,000 కోట్లతో డీపీఆర్ తయారు చేశామని, భవిష్యత్తులో ఇక్కడే ఫ్లవర్ మార్కెట్ రావాలి.. ఫిష్ మార్కెట్ రావాలని తీర్చిదిద్దామని చెప్పారు. వందేళ్లను దృష్టిలో పెట్టుకొని మార్కెట్‌కు రూపకల్పన చేశామన్నారు. డబ్బులు, భూమి సిద్ధంగా ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం పని ముందుకు తీసుకెళ్లకపోగా దాదాపు రూ.3 వేల కోట్ల విలువైన ఈ భూమిని అమ్మాలని, టీజీఐఐసీకి ఇచ్చి తమ వాళ్లకు కట్టబెట్టాలని చూస్తున్నదని హరీష్‌రావు ఆరోపించారు. రోజూ 2530 వేల మంది రైతులకు ఉపయోగపడేది ముఖ్యమా.. లేక నలుగురైదుగురు వ్యాపారులు ముఖ్యమా అని హరీష్‌రావు ప్రశ్నించారు. ఇక్కడ భూములకు ప్రత్యామ్నాయంగా దిల్ భూముల్లో మార్కెట్ కట్టిస్తాం అంటున్నారు. ఆ దిల్ భూముల జోలికి వెళ్లొద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇన్వాల్వ్ ఉంది. ఎస్సీ రైతులు పంట పండిస్తున్నారు. అలాంటి భూమి ప్రత్యామ్నాయంగా ఇస్తామంటే ఎలా నమ్మాలి అని హరీష్‌రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి భూముల మీద కన్ను పడింది.. ఎక్కడ భూములు ఉన్నా వాటిని అమ్మేయడమే పనిగా పెట్టుకున్నాడని ఘాటుగా విమర్శించారు. నీ కమీషన్ల కోసం రైతుల భూములు కూడా వదిలిపెట్టవా రేవంత్ రెడ్డీ అని నిలదీశారు. కబ్జాలకు కాదేదీ అనర్హం అన్నట్లు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఈ మార్కెట్ భూములపై కన్ను పడింది.. కూరగాయలు, పండ్లు పండించే రైతుల కోసం ఉన్న మార్కెట్ భూమిని అమ్మేస్తావా.. ఈ మార్కెట్‌ను ఆపే కుట్ర జరుగుతున్నది అని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఇక్కడ మార్కెట్ వచ్చేదాకా బీఆరఎస్ కొట్లాడుతుందని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కోటి ఎకరాల భూమిని నిషేధిత భూముల్లో చేర్చారంటూ ఆ భూముల్లో రైతుల భూములు చేర్చి రైతులను ఇబ్బంది పెట్టొద్దని కోరుతున్నామని హరీష్‌రావు చెప్పారు. స్వయంగా మీరు రైతు కాబట్టి ప్రభుత్వంతో కొట్లాడి ఇక్కడే మార్కెట్‌ను నిర్మించాలి అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరుతున్నాన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## సంపాదకీయం

# సహజవాయువు కోసం ఉద్యమించాల్సిందే!

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదిరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. 5 రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజవాయువు కేటాయింపులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సివస్తోంది. ఈ క్రమంలో దేశీయంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండాకాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయి. ఈ క్రమంలో కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవాయువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50 శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని సీపీఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది. ఈ గ్యాస్ వల్ల ఎపి ఆర్థిక వ్యస్థ కూడా బలపడుతుంది. ప్రజల సమస్యలు తీరుతాయి. దీనిపై చంద్రబాబు పట్టుబట్టాల్సిన తరుణం ఇది. అయితే కార్పోరేట్ దిగ్గజాల చేతిలో ఉన్న ఈ వ్యవహారం విషయంలో చంద్రబాబు అంత తొందరగా నోరువిప్పుతారని అనుకోరాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడ రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ఇక్కడ లభించే గ్యాస్ ఇక్కడి ప్రజలకు సరఫరా చేస్తే... రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ విషయంలో స్థానిక ప్రజలే ఉద్యమాలు చేపట్టాల్సి ఉంది. బ్లో అవుట్‌లతో బాధలు పడుతున్న ప్రజలు, గ్యాస్ వల్ల లాభాలు కూడా పొందాలి. మన గ్యాస్ మనకే అని ఉద్యమించాలి. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన కృష్ణా-గోదావరి డి6 బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి అవుతోందని అంచనా. రిలయన్స్ కంపెనీ పైపులైన్లు ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట గ్యాస్ వినియోగం రోజుకు నాలుగు వేల టన్నులు. ఆయిల్ డ్రిల్లింగ్, ఇతర కార్యకలాపాలతో నిత్య కాలుష్యమేగాక బ్లో అవుట్‌లు, ఇతర ప్రమాదాల్లో రాష్ట్రం విలువైన ప్రాణాలను కోల్పోతున్నది. అత్యంత విలువైన సహజ వనరులను రాష్ట్రం కోల్పోతోంది. కనుక నష్టాలు రాష్ట్రానికి, లాభాలు రిలయన్స్‌కు చెందడం సరికాదు. ఇక్కడి సహజ వాయువును కనీసం 50శాతం ఇక్కడి ప్రాంత ప్రజలకు కేటాయించిన తరవాతనే మిగతాది తరలించడం న్యాయం. మన తీరంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ రాష్ట్రానికి కేటాయిస్తే కరెంటు కష్టాలు కూడా తగ్గుతాయి. కాబట్టి రాష్ట్రంలో లభించే ప్రకృతి వనరులను సరిగా వినియోగించు కుంటే ఇలాంటి ఇబ్బందులు రావు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మన వాటా మనకు వస్తే రూ.950 ఉన్న సిలిండర్ ధర రూ.300- 350కు, యూనిట్ కరెంటు రూపాయికి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. పిఎన్‌జి ఇంకా తక్కువ ధరకే లభిస్తుంది. చమురు, సహజ వాయువు జాతీయ సంపద కనుక రాష్ట్రానికి ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇచ్చి మిగిలినది ఇతర రాష్ట్రాలకు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. మన సహజ వనరులను రిలయన్స్‌కు అప్పగించి, మనం ఇబ్బంది పడటం అన్యాయం. కెజి బేసిన్‌లో చట్టబద్ధంగా రావాల్సిన చమురు, సహజవాయువు వాటాను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అవసరమైతే అసెంబ్లీ తీర్మానించాలి. ఈ విషయంలో అఖిలపక్షంలో చర్చించాలి. గతంలోకి వెళితే కృష్ణా-గోదావరి డి6 బేసిన్ ను రిలయన్స్ ఇండిస్ట్రీస్‌కు 20 ఏళ్ల క్రితం అప్పుడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధం గా కేటాయించాయి. భూగర్భ నిక్షేపాలను కనుగొన్నపుడు లభించే ఉత్పత్తుల్లో ఆయా కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి వాటాగా సరఫరా చేసే చమురు, సహజవాయువులో 50 శాతాన్ని సంబంధిత రాష్ట్రాలకు కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఈ విషయాన్ని గురించి పెట్రోలియం మంత్రిత్వ శాఖను నిలదీసింది. కనుక ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో ఉత్పత్తి అవుతున్న కృష్ణా-గోదావరి బేసిన్ సహజ వాయువులో సగం రాష్ట్ర అవసరాలకు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దీనిని చంద్రబాబు లేవనెత్తడం మంచిది. కేంద్రంలో అధికారం పంచుకుంటున్న చంద్రబాబు ఈ విషయంలో ఇప్పటికైనా డిమాండ్ ముందుకు తీసుకుని రావాలి. రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎలాగూ ఇవ్వడం లేదు. విభజన సమస్యలు అలాగే ఉన్నాయి. అయితే చంద్రబాబు కోరిన వెంటనే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అందువల్ల సహజ వాయువు విషయంలో ఒత్తిడి పెంచితే కేంద్రం దిగిరాక తప్పదు. ప్రజలు కూడా ఆందోళనలకు దిగితే తప్ప రాష్ట్రానికి చురుకు పుట్టదు.

# కోల్‌కతాపై పాక్ మంత్రి సంచలన వ్యాఖ్యలు

- భారత భద్రతా ఏజెన్సీలు హై అలర్ట్
- ఎన్నికల వేళ ఉగ్ర కుట్రలపై నిఘా
- 'ఆపరేషన్ సిందూర్' తరహాలోనే బుద్ధి చెబుతామని హెచ్చరిక



**న్యూఢిల్లీ/కోల్‌కతా, ఏప్రిల్ 6:** భారత్‌లో ఏదైనా 'ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్' జరిగితే, దానికి ప్రతికారంగా కోల్‌కతాను టార్గెట్ చేస్తామంటూ పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు అంతర్జాతీయంగా కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత భద్రతా ఏజెన్సీలు అత్యంత అప్రమత్తమయ్యాయి. పాక్ మంత్రి వ్యాఖ్యల వెనుక ఉన్న లోతైన కుట్రలను అధికారులు విశ్లేషిస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను దృష్టిలో ఉంచుకునే పాక్ మంత్రి కోల్‌కతాను ప్రస్తావించారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. హర్కత్-ఉల్-జిహాద్ ఇస్లామీ (హుజీ), జమాత్-ఉల్ ముజాహిదీన్ బంగ్లాదేశ్ (జేఎంబీ) వంటి ఉగ్రవాద సంస్థలను రెచ్చగొట్టి, బెంగాల్ మరియు అసోం రాష్ట్రాల్లో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం అందింది. ఎన్నికల వాతావరణాన్ని చెడగొట్టడమే పాక్ ప్రధాన ఉద్దేశమని అధికారులు అనుమానిస్తున్నారు. భారత్, బంగ్లాదేశ్ మధ్య రోజురోజుకూ బలపడుతున్న ఆర్థిక, భద్రతా సంబంధాలు పాకిస్థాన్‌కు కంటగింపుగా మారాయి. ఈ రెండు దేశాల మధ్య చిచ్చు పెట్టేందుకు పశ్చిమ బెంగాల్ లేదా ఈశాన్య రాష్ట్రాల్లో ఉగ్ర దాడులు చేయించి, ఆ ప్రాంతాల్లో అస్థిరత సృష్టించాలని పాక్ ఐఎస్ఐ వ్యూహాలు పన్నుతోందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా గతంలో చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' తరహాలోనే అత్యంత కఠినంగా బదులిస్తామని భారత ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. "సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తే, దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తాం. ఉగ్ర స్థావరాలను పూర్తిగా మూసివేస్తే తప్ప చర్చల ప్రసక్తే లేదు" అని భారత్ తేల్చిచెప్పింది. భారత సైన్యం దాడులతో నిర్వీర్యమైన ఉగ్రవాద సంస్థల్లో నైతిక స్థైర్యం నింపేందుకు, కొత్త ఉగ్రవాదులను రిక్రూట్ చేసుకునేందుకే పాక్ మంత్రులు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతానికి కోల్‌కతా సహా సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# ఇరాన్‌కు మరో కోలుకోలేని దెబ్బ

- ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఖదేమీ మృతి
- అమెరికా, ఇజ్రాయెల్ దళాల వైమానిక దాడిలో హతం
- ఫిబ్రవరి నుంచి కూలుతున్న ఇరాన్ అగ్రనేతలు



**టెహ్రాన్/వాషింగ్టన్, ఏప్రిల్ 6:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్‌కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా జరిపిన వైమానిక దాడిలో ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఇంటెలిజెన్స్ చీఫ్, మేజర్ జనరల్ సయ్యద్ మజీద్ ఖదేమీ మరణించారు. సోమవారం తెల్లవారుజామున ఈ దాడి జరిగినట్లు ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ ఘటనపై ఐఆర్‌జీసీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇది నేరపూరిత ఉగ్రవాద దాడి అని, ఈ దాడిలో ఖదేమీ 'షహీద్' (అమరుడు) అయ్యారని పేర్కొంది. అయితే, దాడి ఎక్కడ జరిగిందనే ప్రదేశాన్ని మాత్రం ఐఆర్‌జీసీ వెల్లడించలేదు. ఇరాన్ భద్రతా వ్యవస్థలో అత్యంత శక్తివంతమైన నిఘా విభాగానికి ఖదేమీ నాయకత్వం వహిస్తున్నారు. ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి జరుగుతున్న దాడుల్లో ఇరాన్ అనేక మంది ఉన్నతాధికారులను కోల్పోయింది. గత నెలలోనే ఇరాన్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ, ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్‌లను ఇజ్రాయెల్ దళాలు హతమార్చాయి. అంతకుముందు ఐఆర్‌జీసీ చీఫ్ మహమ్మద్ పక్‌పూర్, బసీజ్ ఫోర్స్ చీఫ్ ఘోలామ్‌రెజా సొలైమానీ వంటి కీలక నేతలు కూడా ఈ దాడుల్లో మరణించారు. ఫిబ్రవరి 28న జరిగిన తొలి దాడిలోనే ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణించడం తెలిసిందే. ప్రస్తుతం ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ కొత్త సుప్రీం లీడర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన్ను కూడా లక్ష్యంగా చేసుకుంటామని అమెరికా, ఇజ్రాయెల్ హెచ్చరించింది.

# శత్రువుకు చిక్కకూడదని సొంత విమానాన్ని పేల్చేసిన అమెరికా!

### ఇరాన్ ఎడారిలో హైడ్రామా

### సాంకేతిక రహస్యాల రక్షణకే అగ్రతాంబూలం




**వాషింగ్టన్/టెహ్రాన్, ఏప్రిల్ 6:** ఇరాన్ భూభాగంలో తమకు చెందిన అత్యాధునిక విమానాన్ని అమెరికా స్వయంగా పేల్చివేసింది. సుమారు 931 కోట్ల రూపాయల ($100 మిలియన్ల) విలువైన ఈ విమానాన్ని శత్రు దేశానికి చిక్కకూడదనే ఏకైక కారణంతో ధ్వంసం చేసింది. ఈ ఘటన ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే.. ఇటీవల ఇరాన్‌లో చిక్కుకుపోయిన తమ ఫైటర్ పైలట్‌ను రక్షించేందుకు అమెరికా సైన్యం రహస్యంగా ఒక ఆపరేషన్ నిర్వహించింది. ఈ క్రమంలో పైలట్‌ను తరలించేందుకు వెళ్లిన విమానాల్లో ఒకటి సాంకేతిక లోపంతో ఎడారి ప్రాంతంలో నిలిచిపోయింది. ఆ విమానంలో అత్యంత కీలకమైన సెన్సార్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, రహస్య యుద్ధ సాంకేతికత ఉన్నాయి. ఈ టెక్నాలజీ ఇరాన్ చేతికి చిక్కితే తమ సైనిక రహస్యాలు బయటపడతాయని అమెరికా భావించింది. ఆర్థికంగా భారీ నష్టమైనా భరించి, దేశ భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో అక్కడున్న కమాండోలు ఆ విమానాన్ని పేల్చివేసి, పైలట్‌ను మరో విమానంలో సురక్షితంగా తరలించారు. ఈ ఘటన 1980లో జరిగిన 'ఆపరేషన్ ఈగిల్ క్లా' వైఫల్యాన్ని గుర్తుచేస్తోంది. అప్పట్లో కూడా అమెరికా తమ విమానాలను ఇరాన్ ఎడారిలో వదిలిరావడంతో విమర్శలు ఎదుర్కొంది. ఈసారి అలాంటి పొరపాటు పునరావృతం కాకుండా అమెరికా జాగ్రత్త పడింది. ప్రస్తుతం ఇరాన్ ఈ విమాన శకలాల ఫొటోలను విడుదల చేస్తూ, అమెరికా ఆపరేషన్ విఫలమైందని ప్రచారం చేస్తోంది.

# ట్రంప్ 'నరకం' వార్నింగ్‌కు ఇరాన్ కౌంటర్

- 'తబాస్' పరాజయాన్ని గుర్తు చేస్తూ చమత్కారం!
- 1980 నాటి 'ఆపరేషన్ ఈగిల్ క్లా' వైఫల్యంపై సోషల్ మీడియాలో పోస్టులు
- చరిత్ర పునరావృతమవుతుందంటూ హెచ్చరిక





**టెహ్రాన్/వాషింగ్టన్, ఏప్రిల్ 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు ఇరాన్ మధ్య మాటల యుద్ధం పరాకాష్టకు చేరింది. హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్ 'నరకాన్ని' చూస్తుందన్న ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ గట్టిగానే బదులిచ్చింది. అయితే, ఈసారి కేవలం మాటలతో కాకుండా, అమెరికా సైనిక చరిత్రలోనే అత్యంత అవమానకరమైన 'ఆపరేషన్ ఈగిల్ క్లా' వైఫల్యాన్ని గుర్తు చేస్తూ ఇరాన్ సోషల్ మీడియాలో చేసిన పోస్టులు ఇప్పుడు అంతర్జాతీయంగా వైరల్ అవుతున్నాయి.

### నాడు ఏం జరిగింది?

1979లో ఇరాన్ విప్లవం సమయంలో టెహ్రాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయంలో బందీలుగా చిక్కుకున్న 52 మంది అమెరికన్లను విడిపించేందుకు అప్పటి అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ 1980 ఏప్రిల్ 24న 'ఆపరేషన్ ఈగిల్ క్లా' అనే రహస్య సైనిక చర్యకు ఆదేశించారు. అత్యంత నైపుణ్యం గల కమాండోలు, అత్యాధునిక హెలికాప్టర్లతో ఈ ఆపరేషన్ ప్రారంభమైంది.

### ప్రకృతి సృష్టించిన ప్రళయం

ఇరాన్ ఎడారిలోని 'తబాస్' ప్రాంతంలో ఊహించని విధంగా భారీ ఇసుక తుపాను (హబూబ్) చెలరేగింది. దీనివల్ల హెలికాప్టర్ల విజిబిలిటీ పూర్తిగా దెబ్బతింది. మూడు హెలికాప్టర్లు సాంకేతిక లోపాలతో మొరాయించడంతో మిషన్‌ను రద్దు చేయాలని నిర్ణయించారు. అయితే, వెనుదిరుగుతున్న సమయంలో ఒక హెలికాప్టర్ ఇంధనం నింపుతున్న రవాణా విమానాన్ని ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాదంలో ఎనిమిది మంది అమెరికా సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ప్రాణభయంతో మిగిలిన దళాలు సహచరుల మృతదేహాలను, విమానాలను, కీలక రహస్య పత్రాలను అక్కడే వదిలేసి పరారయ్యాయి. ఈ వైఫల్యం అగ్రరాజ్యం సైనిక సామర్థ్యాన్ని ప్రపంచం ముందు పలచన చేసింది. నాడు జిమ్మీ కార్టర్ ఓటమికి కూడా ఈ ఘటనే ప్రధాన కారణమైంది. ఇరాన్ దీనిని 'దైవకృప'గా భావిస్తూ, అమెరికా బలహీనతకు నిదర్శనంగా ఇప్పటికీ ప్రస్తావిస్తుంటుంది.

### ట్రంప్‌కు పరోక్ష హెచ్చరిక

తాజాగా ట్రంప్ 'నరకం' చూపిస్తానన్న వ్యాఖ్యలపై ఇరాన్ స్పందిస్తూ.. "మరోసారి అలాంటి తప్పు చేయవద్దు.. తబాస్ ఎడారి చరిత్రను ఒక్కసారి గుర్తు చేసుకోండి" అంటూ పరోక్షంగా హెచ్చరించింది. ట్రంప్ వ్యాఖ్యలను 'పిచ్చివాడి మాటలు'గా కొట్టిపారేస్తూ, చరిత్ర పునరావృతమవుతుందని సోషల్ మీడియా వేదికగా చమత్కరించింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ముదిరాయి.

# ఇరాన్‌పై భీకర వైమానిక దాడులు

### 13 మంది దుర్మరణం

**టెహ్రాన్/వాషింగ్టన్, ఏప్రిల్ 6 :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తార స్థాయిని చేరుకున్నాయి. యూఎస్ మిలిటరీ స్థావరాలు, మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఇటీవల ఇరాన్ కొన్ని దాడులు చేసింది. వాటికి ప్రతీకారంగా సోమవారం తెల్లవారుజామున ఇరాన్‌పై భీకర వైమానిక దాడులు జరిగాయి. అమెరికా- ఇజ్రాయెల్ సంయుక్తంగా ఈ దాడులు చేసినట్టు తెలుస్తోంది. నిర్దేశించిన గడువులోగా హర్మూజ్ జలసంధిని నౌకల రాకపోకలకు వీలుగా తెరవకపోతే ఇరాన్‌లో వంతెనలు, విద్యుదుత్పత్తి కర్మాగారాలను నామ-రూపాల్లేకుండా చేస్తామని, నరకం చూపిస్తామని ఇటీవల టెహ్రాన్‌ను ట్రంప్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ క్రమంలోనే ఇరాన్‌పై దాడులు జరగడం గమనార్హం. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని పాలక భవనాలే లక్ష్యంగా క్షిపణులు దూసుకొస్తున్నాయి. ఈ క్రమంలోనే 13 మంది మృతి చెందడంతో పాటు పలువురికి గాయాలైనట్టు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. రాజధానిలోని షరీఫ్ యూనివర్సిటీపై వైమానిక దాడులు జరిగాయి. ఈ ఘటనలో క్యాంపస్ భవనం తీవ్రంగా దెబ్బతినడంతో పాటు పరిసరాల్లోని సహజవాయువు సరఫరా చేసే పైప్‌లైన్ ధ్వంసమయ్యింది. యుద్ధం కారణంగా విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాస్‌లు నిర్వహించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. దాడులు జరిగిన సమయంలో క్యాంపస్‌లో ఎవరూ లేరని, దీంతో ప్రాణాపాయం తప్పిందని స్థానిక మీడియా తెలిపింది. "దేశ ప్రజలను లక్ష్యంగా చేసుకొని శత్రువులు దాడి చేస్తున్నారు. మా పౌరులను టార్గెట్ చేస్తే ప్రతీకారం తీవ్రస్థాయిలో ఉంటుంది. అందరూ అప్రమత్తంగా ఉండండి" అంటూ ఇరాన్ సెంట్రల్ మిలిటరీ కమాండ్ హెచ్చరికలు జారీ చేసింది. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట మీద నిలబడే వ్యక్తి కాదు. ఏ సమయంలో ఏం చేస్తారో తెలియదు. ఆయన ప్రవర్తన గురించి ఇరానియన్లు, అమెరికన్లు ఎవరూ అంచనా వేయలేరు. హర్మూజ్ జలసంధిని మొత్తం ప్రపంచం కోసం తెరిచి ఉంచినా ఇరాన్ శత్రువులకు మాత్రం మూసే ఉంటుంది" అని దేశ సాంస్కృతిక మంత్రి రెజా సాల్హీ అమిరీ పేర్కొన్నారు.

## ఘనంగా బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం



**రామారెడ్డి రాజముద్ర న్యూస్:** ,రామారెడ్డి మండలం లోని పోసానిపేట్ గ్రామంలో బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం ఘనంగా చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో కురుమ యువ చైతన్య సమితి జిల్లా టీం, కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి వ్యవస్థపక అధ్యక్షులు చెలిమేటి గంగాధర్, కురుమ కేవైసీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబల్ల సాయి నిఖిల్, జిల్లా ఉపాధ్యక్షుడు పుల్ల గంగాధర్,,తొలి గౌరవ అధ్యక్షుడు కందూరి చంద్రశేఖర్, జిల్లా తొలి అధ్యక్షుడు చేకూరి రజినీకాంత్, జిల్లా కార్యదర్శి భాస్కర్, జివిఎం విటల్, రామారెడ్డి మండల సైనికుడు మల్లేష్,, దేవరాజ్, సాయి, శేఖర్, సురేష్, రాజు, గంగాధర్, కేవైసీఎస్ టీం సభ్యులు కుల పెద్దలు. రవి, బాలమల్లు, రాజయ్య సంతోష్ రవి తదితరులు పాల్గొన్నారు.

## పోర్టర్ యాప్ దోపిడి ని అరికట్టాలి

**సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఏ.అశోక్**



**కూకట్ పల్లి, రాజముద్ర న్యూస్;** కూకట్ పల్లి నియోజకవర్గం లోని వై జంక్షన్ లో ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో సీఐటీయూ పిలుపు లో భాగంగా పోర్టర్ యాప్ దోపిడీ ని అరికట్టాలని, వంద రూపాయలకు 19రూపాయలు దోచుకోవడం బాధాకరం అని తెలంగాణ రాష్ట్రం లో పోర్టర్ యాప్ ని బంద్ చెయ్యాలని కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం యాప్ ను ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని మాట్లాడారు. కార్మికులు ఈఎంఐ లతో ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ కొనుక్కుని డీజిల్ ధరలు పెరుగుతుంటే జీవనం సాగడమే కష్టం లా ఉండి మరో పక్క ప్రయివేటు స్కూల్ ల ఫీజులు లక్షలలో, వైద్య ఖర్చులు చెప్పలేనంత ఉంటున్నాయి. ఇన్ని కష్టాలు పడుతూ వాహనాలు నడుపుతుంటే పోర్టర్ వాడు మమ్మల్ని నట్టేట దోపిడీ చేస్తున్నారు. కార్మికుల పక్షాన ఎర్ర జెండా సీఐటీయూ ఉంటుంది పోరాటం చేద్దాం అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, కార్మికులు కనకయ్య, శ్రీశైలం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**రామారెడ్డి రాజ ముద్ర న్యూస్ :** రామారెడ్డి మండల కేంద్రంలో సోమవారం రోజున తోట ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, అతనికి ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు, ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ భానూరి నరసారెడ్డి, దశరథ్ రెడ్డి, నారాయణరెడ్డి, లేగల మైపాల్, కడెం శ్రీకాంత్, ఆరుగొండ ప్రసాద్, పోతునురి ప్రసాద్, రాజు, స్వామి, రాజయ్య, జంగం లింగం, రాజులు, బిట్ల రవి, వడ్డే రవి, కార్యకర్తలు, నాయకులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సేవకు సత్కారం పాఠశాలకు సాయం



**దమ్మపేట, ఏప్రిల్ 06 రాజముద్ర న్యూస్:** దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో సమాజ సేవకు ప్రాధాన్యం ఇచ్చిన దాతలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అభినందించారు. గ్రామానికి చెందిన బాల రవికుమార్, మోరంపూడి చెన్నారావు ఆర్థిక సహకారంతో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆటవస్తువులు, టీవీ వంటి అవసరమైన సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాటిని ఆవిష్కరించి దాతలను సన్మానించారు.విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి సహాయం ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, గ్రామ స్థాయిలో సేవా కార్యక్రమాలు మరింత పెరగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పాఠశాలలో పిల్లలకు మంచి వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా చూడాలని సూచించారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వాడపల్లి నవమణిరాజు, పర్వతనేని ప్రభాకరరావు, బాల ప్రమీలారాణి, దొడ్డా సరోజినీ, దొడ్డా సత్యావతిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేతం రుక్మిణి, ఎంఈఓ జగపతి, ప్రధానోపాధ్యాయుడు డి. శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అన్నదాన కార్యక్రమం





**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:**

బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుంటూ ఏప్రిల్ 5న దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఆయన జయంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటారు. భక్తమండలి కమిటీ ఖాజాగూడ విలేజ్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షులు ఎం రాజేష్ గ్రామ పెద్దలు బి ఈశ్వరయ్య, కే రాజు, ఎం సుధాకర్, డి అరుణ్, ఆర్ నరేష్, ఎన్ నరేష్, డి వినోద్, డి బాలకృష్ణ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకల ను నిర్వహించారు. అనంతరం. అన్నదాన కార్యక్రమం ను పెద్ద ఎత్తున నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇంటితో పేదింటి కల నెరవేరుతుంది



**చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్**

**రాజముద్ర న్యూస్ :** ఇందిరమ్మ ఇంటితో పేదింటి కల నెరవేరుతుందని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన బీమ్ భరత్ అన్నారు. సోమవారం రోజు షాబాద్ మండలం మాచన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని, పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ. పేదల పక్షాన దేవునిలా నిలబడ్డారన్నారు. పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, టీపిసిసి కార్యదర్శులు, మాచన్ పల్లి రామ్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి, పోతుగల్ సర్పంచ్ నర్సింలు, షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్, దామర్ల పల్లీ మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్, మాజీ అధ్యకులు బాల కృష్ణ రెడ్డి, కొమరబండ ఆలయ చైర్మన్ వెంకటయ్య, యాదయ్య, డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి, నరసింహులు, మన్మర్రి సత్యం, అంతారం బుచ్చయ్య, సుభాష్ చంద్ర బోస్, మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి భాస్కర్, కోళ్ళ యాదయ్య, ఆంజనేయులు, బాలరాజు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ప్రవీణ్ గౌడ్, మిరియాల రమేష్, మహేందర్ రెడ్డి, రమేష్, శివ, శ్రీనివాస్, సత్తయ్య, పాండు, జీలకరి కృష్ణ, క్రాంతి కుమార్, నవీన్, చెన్నయ్య, శ్రీనివాస్ గౌడ్, మహేందర్, శివకుమార్, యదయ్య, తదితరులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అక్రిడిటేషన్ దరఖాస్తులు నిరంతర ప్రక్రియ

- **సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక**
- **అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ**

**హైదరాబాద్, ఏప్రిల్ 6, రాజముద్ర న్యూస్ :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూటిని చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రెడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

## నాణ్యమైన ఆహారం ద్వారానే మెరుగైన ఆరోగ్యం






**వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారానే మెరుగైన జీవనం సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరూ ఆహారంపై శ్రద్ధ వహించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దిపక్ తివారి అన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రం లోని సంగం లక్ష్మి బాయి ఉన్నత పాఠశాల హెల్త్ వీక్ ఈట్ రైట్ స్టే హెల్త్య ను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను చేపడుతుందని, ఇందులో భాగంగా ఏప్రిల్ 6వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం లోని సంగం లక్ష్మి బాయి ఉన్నత పాఠశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు హెల్త్ వీక్ "ఈట్ రైట్ స్టే హెల్త్య అవగాహన ర్యాలీని ప్రారంభించారు. మనం తీసుకునే ఆహారం మన ఆరోగ్యంపై దాదాపు 90 శాతం ప్రభావం చూపుతుందని, మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఉత్తమ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతిరోజు ప్రజలు రోజువారి కార్యక్రమాల హడావిడిలో పని భారంతో కూడిన జీవనశైలిలో సతమతమవుతూ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అందుబాటులో బయట లభించే అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల చిన్న వయస్సులోనే క్యాన్సర్, గుండెపోటు వంటి ప్రమాదకర వ్యాధులు పెరుగుతున్నాయని అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. పొంచి ఉన్న అనారోగ్య ఉపద్రవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆహారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఆహారమే మహాభాగ్యం అనే అంశాన్ని గుర్తు చేసుకుంటూ జంక్ ఫుడ్ స్వస్తి పలుకుతూ తాజా కూరగాయలు, వేడి భోజనం, ఇంట్లో వంటకాలకు ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు రోజువారీ జీవితంలో పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవాలని కోరారు. తిను బండారాలు, భోజనశాలలు, అల్పాహార కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, భోజన తయారీకి ఉపయోగించే ముడి సరుకుల నాణ్యత ప్రమాణాలను జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం పర్యవేక్ష్మించాలని సూచించారు. అనంతరము కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి టీచర్లు, ఎస్సి , ఎస్టి , బి సి వెల్ఫేర్ ఆఫీసర్స్, వార్డేన్స్ కు ఫుడ్ సేఫ్టీ పైన అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో జాడ్ పి సి ఇ ఓ సుదీర్, డి ఎం హెచ్ ఓ స్వర్ణ కుమారి, ఫుడ్ సేఫ్టీ అధికారి జగన్నాథం, విద్యార్థినిలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యం అత్యంత ప్రధానం





- మానసిక ధైర్యం ఎంతో అవసరం
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మహావీర్ కళాశాల ఆడిటోరియంలో పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం స్ట్రెంగ్త్నింగ్ మైండ్ 'స్ట్రెస్ మేనేజ్‌మెంట్, రెసిలెన్స్ అనే కీలక అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని నిపుణులు సూచించిన పలు అంశాలపై అవగాహన పొందారు. ఈ వేదికపై జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజ రక్షణలో నిరంతరం ఒత్తిడితో కూడిన విధులను నిర్వహించే పోలీస్ సిబ్బందికి మానసిక ఆరోగ్యం అత్యంత ప్రధానమని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే కేవలం శారీరక దృఢత్వం మాత్రమే సరిపోదని, మానసిక స్థైర్యం (రెసిలియన్స్) కూడా ఎంతో అవసరమని ఆమె వివరించారు. విధి నిర్వహణలో వచ్చే ఒత్తిడిని (స్ట్రెస్) అధిగమించి, వృత్తిపరమైన బాధ్యతలకు, వ్యక్తిగత జీవితానికి మధ్య సమతుల్యతను ఎలా కాపాడుకోవాలనే విషయాలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు సిబ్బందిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడమే కాకుండా, వారి వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించడానికి వ్యక్తిగత శ్రేయస్సుకు ఎంతగానో దోహదపడతాయని ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం ఈ సదస్సులో భాగంగా ప్రముఖ నిపుణులు ఆశిష్ చౌహాన్, నిదా ఫాతిమా హజరి ఆధ్వర్యంలో ప్రత్యేక సెమినార్లు నిర్వహించబడ్డాయి. ఆశిష్ చౌహాన్, 'స్ట్రెంగ్త్నింగ్ మైండ్' అంశంపై మాట్లాడుతూ.. క్లిష్ట పరిస్థితుల్లో మనస్సును ఏకాగ్రతతో ఎలా ఉంచుకోవాలి, ప్రతికూల ఆలోచనలను అధిగమించి సానుకూల దృక్పథంతో ఎలా ముందుకు సాగాలి అనే విషయాలను వివరించారు. నిదా ఫాతిమా హజరి రెసిలెన్స్ 'స్ట్రెస్ మేనేజ్‌మెంట్ పై అవగాహన కల్పిస్తూ నిత్యం ప్రజలతో మమేకమయ్యే పోలీస్ సిబ్బంది సహనాన్ని ఎలా పెంపొందించుకోవాలి, ఒత్తిడిని తగ్గించుకునేందుకు దైనందిన జీవితంలో పాటించాల్సిన చిన్న చిన్న మార్పులు, వ్యాయామాల గురించి ప్రాక్టికల్ సెషన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ముగింపులో సిబ్బంది అడిగిన పలు సందేహాలను నిపుణులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డీసీఆరబీ డీఎస్పీ జానయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, ఏ ఆర్ డీఎస్పీ వీరేష్, సీఐ లు, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# మైనార్టీ నిరుద్యోగ యువతకు విదేశీ ఉపాధి అవకాశం

### మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి

**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** నిరుద్యోగ మైనారిటీ యువత విదేశీ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 6వ తేదీ నుండి రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ ద్వారా తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ( టి ఓ ఎం సి ఓ ఎం) సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించుటకు పలు దేశాలలో ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి తెలిపారు. జిల్లాలోని అర్హత గల మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ వికారాబాద్ అధికారిని రాజేశ్వరి పేర్కొన్నారు.

**అందుబాటులో ఉన్న విదేశీ ఉద్యోగ అవకాశాలు:**

1. జర్మనీ – నర్సింగ్ ఉద్యోగాలు

**పోస్టు:** రిజిస్టర్డ్ నర్సులు (పురుషులు, మహిళలు)

**అర్హత:** జిఎన్ఎమ్, బీఎస్సీ నర్సింగ్ సంబంధిత అనుభవం అవసరం

వార్షిక వేతనం సుమారు 22 లక్షల నుండి 25 లక్షల వరకు



అదనపు ప్రయోజనాలు: ఓటీ, ఇతర అలవెన్సులు

భాషా నైపుణ్యం ఇంగ్లీష్, అవసరమైతే జర్మన్ శిక్షణ

2. జర్మనీ – ఎలక్ట్రికల్, పవర్ లైన్ టెక్నీషియన్ ఉద్యోగాలు

**అర్హత:** డిప్లొమా, బి.టెక్, సంబంధిత సాంకేతిక కోర్సు

**వేతనం:** నెలకు సుమారు 2910 (భారత కరెన్సీలో సుమారు (3 లక్షలు) ఉచిత వసతి సౌకర్యం

3. ఖతార్ దోహా నర్సింగ్ ఉద్యోగాలు

**పోస్టు:** రిజిస్టర్డ్ నర్సులు

**అర్హత:** జిఎన్ఎమ్, బీఎస్సీ నర్సింగ్ అనుభవం కనీసం 2 సంవత్సరాలు తప్పనిసరి

వేతనం నెలకు 5000 క్యూ ఏ ఆర్ (సుమారు 1,21,000 పైగా) ఉచిత వసతి, రవాణా, విమాన టికెట్, మెడికల్ ఇన్సూరెన్స్

4. గ్రీస్ – హాస్పిటాలిటీ, ఇతర ఉద్యోగాలు

క్రింది పోస్టులకు ఉద్యోగావకాశాలు కలవు, హౌస్ కీపింగ్, వెయిటర్లు, బార్టెండర్లు, కుక్స్, హోటల్ రిసెప్షనిస్ట్ , స్పా థెరపిస్టులు, ఎలక్ట్రిషియన్లు ప్లంబర్లు, లైఫ్ గార్డులు ,గార్డెనర్లు, బెల్ బాయ్స్ ,ఫిషర్‌మెన్

**వేతనం:** సుమారు 97,000 నుండి 1,22,000 వరకు నెలకు సాధారణ నిబంధనలు:

వయస్సు 21 నుండి 35 సంవత్సరాలు

ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం తప్పనిసరి 2 నుండి 3 సంవత్సరాల అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

వసతి, ఆహారం, మెడికల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా కల్పించబడును


అర్హత, ఆసక్తి కలిగిన మైనారిటీ అభ్యర్థులు తమ బయోడేటా సీవీని వెంటనే tomcomglobal@gmail.com , tomcom.resume@gmail.com ,tomcom.resume@gmail.com లో సమర్పించవలెను. సంప్రదించవలసిన నంబర్లు: 7993357103

# భరోసా పేరే జూపల్లి రమేష్ బాబు

- కార్యకర్తలు, ప్రజలకు అండగా నిలిచే నాయకుడు
- యువత హృదయాల్లో ప్రత్యేక స్థానం
- సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వైస్ చైర్పర్సన్

**అశ్వారావుపేట ఏప్రిల్ 6 రాజముద్ర న్యూస్:**

అశ్వరావుపేట మున్సిపల్ రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన నాయకుడు జూపల్లి రమేష్ బాబు. ఇటీవల మున్సిపల్ వైస్ చైర్పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన, పదవిని అలంకరించడానికి కాదు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి వచ్చిన నాయకుడిగా నిలుస్తున్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన ప్రజల మధ్యే పెరిగి వారి కష్టాలు బాధలు, అవసరాలు ఏమిటో లోతుగా అర్థం చేసుకున్న వ్యక్తి. అందుకే ఆయన రాజకీయ ప్రయాణం కేవలం అధికారంలో ఉండటానికి మాత్రమే కాకుండా సేవ అనే భావనతో ముందుకు సాగుతోంది. వైస్ చైర్పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జూపల్లి రమేష్ బాబు తీసుకున్న ప్రతి అడుగు కార్యకర్తలు ప్రజలు ఇద్దరిలోనూ నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది. "మీకు ఏ సమస్య వచ్చినా నేనున్నా" అనే ఒక మాటతో ఆయన కార్యకర్తలు ప్రజలు గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు. ఈ మాటలు కేవలం నినాదాలుగా కాకుండా ఆయన పనితీరులో ప్రతిఫలిస్తున్నాయి. ఎక్కడైనా సమస్య వచ్చినా ఎవరైనా కష్టాల్లో ఉన్నా అది కార్యకర్త అయినా సాధారణ ప్రజలైనా ముందుగా స్పందించి వారికి తోడుగా నిలబడటం ఆయన ప్రత్యేకత. ఇలాంటి నాయకత్వం వల్లే ఆయన పేరు వినగానే కార్యకర్తలు ప్రజలకు ఒక భరోసా కలుగుతోంది.కార్యకర్తలు ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం ఎంతో ప్రత్యేకం. రాజకీయాల్లో కార్యకర్తలే బలం అయితే ప్రజలే అసలు శక్తి




అన్న నమ్మకంతో వారిని ఎప్పుడూ గౌరవిస్తూ వారి కష్టాలను తనవిగా భావిస్తూ ముందుకు సాగుతున్నారు. చిన్న కార్యకర్త నుంచి పెద్ద నాయకుడి వరకు అలాగే సాధారణ ప్రజల నుంచి వివిధ వర్గాల వారందరినీ సమానంగా చూడటం ఆయన వ్యక్తిత్వానికి ప్రతిబింబం. కష్టకాలంలో కార్యకర్తలు, ప్రజలకు ఆర్థికంగా మానసికంగా తోడుగా నిలబడటం ద్వారా ఆయన నిజమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. యువతలో జూపల్లి రమేష్ బాబు పేరు ఒక ప్రేరణగా మారింది. నేటి యువతకు కావలసినది స్ఫూర్తి అవకాశాలు, మార్గదర్శనం. ఈ మూడు అంశాలను సమన్వయపరుస్తూ యువతతో పాటు సాధారణ ప్రజలతో కూడా మమేకమవుతున్న ఆయన వారిలో కొత్త ఆశలను రేకెత్తిస్తున్నారు. నిరంతరం అందుబాటులో ఉండటం వారి ఆలోచనలను గౌరవించడం వల్ల యువత మాత్రమే కాదు అన్ని వయస్సుల ప్రజలు కూడా ఆయనకు దగ్గరవుతున్నారు. "మనవాడే మన కోసం ఉన్నాడు" అనే భావనతో కార్యకర్తలు, ప్రజలు ఆయన వెంటే నిలుస్తున్నారు. అభివృద్ధి విషయంలో కూడా ఆయన స్పష్టమైన దృష్టితో ముందుకు సాగుతున్నారు. అశ్వరావుపేటలో మౌలిక వసతుల అభివృద్ధి, శుభ్రత, తాగునీటి సమస్యల పరిష్కారం, రోడ్ల విస్తరణ, వీధి దీపాల మెరుగుదల వంటి అనేక అంశాలపై దృష్టి సారిస్తూ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నారు. ప్రజల అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి తక్షణమే స్పందించడం ఆయన పనితీరులో ప్రధాన లక్షణం. కార్యాలయాల్లో కూర్చుని నిర్ణయాలు తీసుకునే నాయకుడు కాదు కార్యకర్తలు, ప్రజల మధ్య ఉండి సమస్యలను పరిష్కరించే నాయకుడు ఆయన. రాజకీయాల్లో నమ్మకం, నిజాయితీ, సేవ అనే విలువలు తగ్గిపోతున్నాయని చాలామంది భావిస్తున్న ఈ రోజుల్లో, జూపల్లి రమేష్ బాబు ఆ విలువలకు ప్రతీకగా నిలుస్తున్నారు. ఆయన మాటల్లో స్పష్టత పనిలో నిజాయితీ, ప్రజల పట్ల ప్రేమఈ మూడు అంశాలు ఆయనను ప్రత్యేక నాయకుడిగా నిలబెడుతున్నాయి. పదవి వచ్చిన తర్వాత మారిపోయే నాయకుల్లో కాకుండా పదవి వచ్చిన తర్వాత మరింత బాధ్యతగా మారిన నాయకుడిగా ఆయన నిలిచారు. అశ్వరావుపేట భవిష్యత్తును మరింత ప్రకాశవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న జూపల్లి రమేష్ బాబు, కార్యకర్తలు, ప్రజల హృదయాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. భరోసా ఇచ్చే నాయకుడు, కష్టాల్లో అండగా నిలిచే మనిషి, యువతకు మార్గదర్శి, ప్రజలకు నమ్మకస్తుడుఇలా అనేక కోణాల్లో ఆయన వ్యక్తిత్వం ప్రతిబింబిస్తోంది. మొత్తానికి, జూపల్లి రమేష్ బాబు అనే పేరు అశ్వరావుపేటలో కార్యకర్తలు, ప్రజలకు ఒక నమ్మకం, ఒక భరోసా, ఒక ఆశగా మారింది. ఆయన అడుగులు ఎప్పటికీ ప్రజల కోసం ముందుకు సాగుతూనే ఉంటాయని, ఆయన నాయకత్వంలో అశ్వరావుపేట మరింత అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని కార్యకర్తలు, ప్రజలు విశ్వసిస్తున్నారు.



## పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ నైపుణ్యానికి వార్షిక మొబైలైజేషన్ ప్రతీక

### వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** వికారాబాద్ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఏఆర్ (అర్మడ్ రిజర్వు) పోలీస్ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వార్షిక మొబైలైజేషన్ కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సోమవారం ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో శారీరక దృఢత్వం, మానసిక వికాసం, క్రమశిక్షణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఏఆర్ సిబ్బంది అత్యవసర సమయాల్లో, బందోబస్తు విధుల్లో, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తారని, వారి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవడానికే ఈ వార్షిక మొబైలైజేషన్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ శిక్షణ కాలంలో సిబ్బందికి ఆయుధాల వినియోగం, డ్రిల్, క్రౌడ్ కంట్రోల్, ఫీల్డ్ క్రాఫ్ట్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఉంటుందని తెలిపారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ విధి నిర్వహణలో నిబద్ధతతో ఉండాలని, ప్రజలకు, జవాబుదారీగా ఉంటూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, విధులతో పాటు సొంత ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ బి.రాములు నాయక్, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఆర్ఐలు నాగరాజు, శ్రీశైలం లు, ఆర్ఎస్ఐ లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదంపై దృష్టి అప్రమత్తతే రక్షణ

**అశ్వారావుపేట, ఏప్రిల్ 06 రాజముద్ర న్యూస్:**



ఆదివారం సాయంత్రం అశ్వారావుపేట మండలంలోని గాండ్లగూడెం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని అశ్వారావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి నాగరాజు రెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ యయాతి రాజు ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను సమగ్రంగా ఆరా తీసి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.అనంతరం పోలీస్ సిబ్బందితో కలిసి ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత వివరించి, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు. హెల్మెట్ వినియోగం, సీటుబెల్ట్ తప్పనిసరి అంశాలపై అవగాహన కల్పించారు.గ్రామ యువకులు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు సహకరించారు. పోలీసులు సూచించిన నియమాలను కచ్చితంగా పాటించాలని స్థానికులకు పిలుపునిచ్చారు.

## కొత్త బాధ్యతలు అభివృద్ధి ఆశలు

**అశ్వారావుపేట, ఏప్రిల్ 06 రాజముద్ర న్యూస్:**



అశ్వారావుపేట తహసీల్దార్‌గా డి. కిషోర్ బాధ్యతలు స్వీకరించారు. మండల కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది స్వాగతం పలికి కొత్త తహసీల్దార్‌ను ఆహ్వానించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే కార్యాలయ వ్యవహారాలపై అవగాహన పొందుతూ, పెండింగ్‌లో ఉన్న అంశాలపై సమీక్ష ప్రారంభించారు. మండల అభివృద్ధి, ప్రజలకు వేగవంతమైన సేవలందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని కిషోర్ తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం, భూసంబంధిత వ్యవహారాల్లో పారదర్శకత, ప్రజలకు సులభ సేవలందించడం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. స్థానికులు, సిబ్బంది నూతన తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ, మండల అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. కొత్త నాయకత్వంలో అశ్వారావుపేట మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందనే ఆశాభావం వ్యక్తమైంది.

## సాయం అందింతే లబ్ధిదారులకు చెక్కులు

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 06 రాజముద్ర న్యూస్:**



అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాలు అనేక కుటుంబాలకు తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు. దరఖాస్తులపై వేగంగా స్పందించి నిధులు మంజూరు చేయడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం కూడా ముఖ్య బాధ్యతగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జగదీశ్వరి, ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంపీఓ షబానా, ఎంఈఓ ఆనంద్ కుమార్, పర్సా వెంకట్, భానోత్ భీముడు, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# మైదానంలోనే కన్నీళ్లు పెట్టుకున్న సంజీవ్ గోయెంకా!

**హైదరాబాద్:** సంజీవ్ గోయెంకా ఈ పేరుకు పెద్ద పరిచయం అక్కర్లేదు. భారతదేశ బిజినెస్ టైకూన్స్ లో ఒకరైన ఈయన ఐపీఎల్ ద్వారా భారతీయులకు మరింత చేరువయ్యారు. ఈయన సాధారణంగా ఐపీఎల్ మ్యాచ్‌ల్లో తన జట్టు కెప్టెన్ పై లేదా కోచ్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, క్లాస్ పీకుతూ కన్పిస్తూ ఉంటాడు. లక్నో సూపర్ జెయింట్స్ యజమాని అయిన సంజీవ్ గోయెంకా ఈసారి మాత్రం పూర్తి భిన్నంగా కనిపించారు. సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో లక్నో విజయం సాధించిన తర్వాత ఆయన కళ్లు చెమర్చాయి. మైదానంలోనే ఆయన ఆనందంతో కన్నీరు పెట్టుకున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఐపీఎల్ 2026 సీజన్ లో లక్నో సూపర్ జెయింట్స్‌కు ఇది తొలి విజయం. తమ మొదటి మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఓటమి పాలైన లక్నోకు, హైదరాబాద్‌పై గెలవడం అత్యవసరంగా మారింది. ఈ గెలుపు జట్టు యజమాని సంజీవ్ గోయెంకాకు ఎంత ప్రాముఖ్యమో ఆయన ప్రవర్తనను బట్టి అర్థమవుతోంది. మ్యాచ్ చివరి ఓవర్లలో జట్టు గెలవాలని ఆయన భక్తితో ప్రార్థిస్తూ కనిపించారు. విజయం ఖాయం కాగానే తన ఉద్వేగాన్ని ఆపుకోలేక కన్నీళ్లు తుడుచుకుంటూ ఉండడం కెమెరాలకు చిక్కింది. గోయెంకా లోని ఈ ఎమోషనల్ యాంగిల్ చూసి అభిమానులు ఇప్పుడు ఆశ్చర్యపోతున్నారు. హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ రిషబ్ పంత్.. సన్‌రైజర్స్ బ్యాటింగ్ బలాన్ని పరీక్షిస్తామంటూ వారిని ముందుగా బ్యాటింగ్ కు ఆహ్వానించారు. అయితే మహమ్మద్ షమీ నేతృత్వంలోని లక్నో బౌలర్లు నిప్పులు చెరిగే బంతులతో హైదరాబాద్ బ్యాటర్లను కట్టడి చేశారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో సన్‌రైజర్స్ 9 వికెట్ల నష్టానికి కేవలం 156 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక 157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నోకు కెప్టెన్ రిషబ్ పంత్ వెన్నెముకగా నిలిచారు. పంత్ అద్భుతమైన అర్ధసెంచరీ (68 పరుగులు) చేయగా, మరోవైపు ఎయిడెన్ మార్క్రామ్ (45 పరుగులు) కీలక ఇన్నింగ్స్ ఆడారు. చివరి నిమిషం వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్లో మరో ఒక్క బంతి మిగిలి ఉండగానే లక్నో విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో లక్నో 7వ స్థానానికి చేరుకుంది. గతంలో ఆటగాళ్లపై అసహనం వ్యక్తం చేసిన గోయెంకా, ఇప్పుడు టీమ్ గెలుపు కోసం కన్నీరు పెట్టుకోవడం చూస్తుంటే ఈ సీజన్ విజయంపై ఆయన ఎంత పట్టుదలగా ఉన్నారో స్పష్టమవుతోంది.

# ఇంత కుల్లుబోతోడివి ఏందయ్యా నువ్వు..

## ఐపీఎల్‌పై పీసీబీ ఛైర్మన్ ఏడుపు!

## 'నెంబర్ వన్' అవుతామంటూ సంచలన వ్యాఖ్యలు!

## పీఎస్ఎల్ 11వ సీజన్ వేళ ఐపీఎల్‌కు సవాల్

**లాహోర్/ముంబై:** పక్కోడిపై పడి ఏడవం మరీ ఫ్యాషన్ అయిపోయింది ఆ సారుకు. ఒకసారి ఏకంగా ఒక దేశం గెలిచిన కప్పును ఎత్తుకుపోయి అబాసు పాలైన, తన బుద్ధి మాత్రం ఇంకా మార్చుకోలేదు. ప్రపంచ క్రికెట్‌లో అత్యంత సంపన్నమైన లీగ్‌గా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్ర సృష్టిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ సారు ఈ మెగా టోర్నీపై పడి ఏడవడం ప్రారంభించాడు. ఇప్పటికే మీకు అర్థం అయ్యి ఉంటుంది ఆ సారు ఎవరో అనేది. ఆయన మరెవరో కాదు.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ. ఇంతకీ ఆయన ఏం మాట్లాడాడో ఈ స్టోరీలో తెలుసుకుందాం. తాజాగా పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ మాట్లాడుతూ.. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు బహిరంగ సవాలు విసిరారు. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలోనే ఇది ప్రపంచంలోనే నంబర్ వన్ ఫ్రాంచైజీ లీగ్‌గా అవతరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం పీఎస్ఎల్ 11వ సీజన్‌కు సిద్ధమవుతున్న తరుణంలో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో పాల్గొన్న నఖ్వీ.. ఈ లీగ్ ఇప్పుడు పెట్టుబడిదారులకు అత్యంత ఆకర్షణీయమైన మార్కెట్‌గా మారిందని పేర్కొన్నారు. పీఎస్ఎల్ 2026 ఫ్రాంచైజీ కేటాయింపు ప్రక్రియలో కనిపిస్తున్న భారీ భాగస్వామ్యం పాక్ క్రికెట్ వ్యవస్థపై పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని, నంబర్ వన్ స్థానాన్ని అందుకోవడం ఎంతో దూరంలో లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే నఖ్వీ చేస్తున్న ఈ వాదనలకు, క్షేత్రస్థాయిలోని గణాంకాలకు మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఐపీఎల్ మీడియా హక్కుల విలువ సుమారు వి6 బిలియన్లుగా ఉంటే, పీఎస్ఎల్ విలువ కేవలం వి93 మిలియన్ల వద్దే ఉంది. అలాగే ఐపీఎల్ వార్షిక ఆదాయం వి1 బిలియన్ దాటగా, పీఎస్ఎల్ కేవలం వి60 మిలియన్లు మాత్రమే ఆర్జిస్తోంది. ప్రపంచ క్రికెటర్ల సంఘం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో కూడా ఐపీఎల్ 62.2 పాయింట్లతో మూడవ స్థానంలో ఉండగా, పీఎస్ఎల్ 48 పాయింట్లతో ఐదవ స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో 'ది హండ్రెడ్' (75.2) అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇదే సమయంలో ప్రస్తుత పీఎస్ఎల్ సీజన్ వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. స్టార్ బ్యాటర్ ఫఖర్ జమాన్ బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడి రెండు మ్యాచ్‌ల నిషేధానికి గురవ్వగా, టీమ్ హోటల్‌కు అనధికారిక అతిథులను తీసుకువచ్చి భద్రతా నిబంధనలను ఉల్లంఘించినందుకు షహీన్ అఫ్రిది, సికందర్ రజాలపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా మ్యాచ్‌లను కేవలం రెండు వేదికలకే పరిమితం చేయడం వంటి సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, ఐపీఎల్‌ను అధిగమిస్తామన్న నఖ్వీ వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.



# ఆర్‌సీబీకి బీసీసీఐ మద్దతు

## అందుకేనా ఈ వరుస విజయాలు?



### ఆడిన రెండు మ్యాచ్‌లలో గెలిచిన ఆర్‌సీబీ

### ఆడిన మూడు మ్యాచ్‌లలో ఓడిపోయిన సీఎస్‌కే

### ఆర్‌సీబీకి మద్దతుగా బీసీసీఐ

**బెంగళూరు:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో షెడ్యూల్ వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్ల మధ్య మ్యాచ్ అనంతరం ఈ వివాదం మరింత ముదిరింది. కొంతమంది అభిమానులు భారత క్రికెట్ మండలి (బీసీసీఐ) షెడ్యూల్‌లో అనుమానాలు ఉన్నాయని, ఆర్‌సీబీకి పరోక్షంగా లాభం చేకూర్చిందని ఆరోపిస్తున్నారు. ఐపీఎల్ 2026లో ఆర్‌సీబీ ఆడిన రెండు మ్యాచ్‌లలో గెలవగా.. సీఎస్‌కే ఆడిన మూడు మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఐపీఎల్ 2026లో ఆర్‌సీబీ తమ తొలి మ్యాచ్‌ను మార్చి 28న ఆడింది. ఆ తర్వాత 7 రోజుల విరామం లభించింది. ఇది బెంగళూరు జట్టుకు పెద్ద ప్లస్‌గా మారింది. ఈ విరామం వల్ల ఆటగాళ్లు విశ్రాంతి తీసుకోవడంతో పాటు గాయాల నుంచి కోలుకోవడానికి కూడా సమయం దొరికింది. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సహా జట్టు మొత్తం చిన్నస్వామి మైదానంలో ఉండటంతో ప్రయాణ అలసట కూడా లేకుండా ఫ్రెష్‌గా బరిలోకి దిగింది. మరోవైపు సీఎస్‌కే పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. మార్చి 30న తొలి మ్యాచ్ ఆడిన చెన్నై.. ఏప్రిల్ 3న రెండో మ్యాచ్ ఆడింది. ఆ తర్వాత పెద్దగా విరామం లేకుండానే బెంగళూరులో ఏప్రిల్ 5న మూడో మ్యాచ్ ఆడాల్సి వచ్చింది.



అస్సాంలో, చెన్నైలో మ్యాచ్‌లు ఆడిన తర్వాత సీఎస్‌కే ప్లేయర్స్ బెంగళూరుకు ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఇది జట్టుపై ప్రభావం చూపిందని చెన్నై అభిమానులు అంటున్నారు. బీసీసీఐపై సోషల్ మీడియాలో సీఎస్‌కే అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'ఒక జట్టుకు పూర్తి విశ్రాంతి, మరొక జట్టుకు వరుస మ్యాచ్‌లు, ప్రయాణాలు... ఇది సమాన అవకాశమేనా?' అంటూ ప్రశ్నిస్తున్నారు. బీసీసీఐ షెడ్యూల్‌పై పారదర్శకత ఉండాలని, అన్ని జట్లకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కొంతమంది క్రికెట్ విశ్లేషకులు ఈ ఆరోపణలను కొట్టిపారేస్తున్నారు. టోర్నమెంట్ నిర్వహణలో పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని షెడ్యూల్ రూపొందిస్తారని, ప్రతి జట్టుకీ ఏదో దశలో ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయని చెబుతున్నారు. ఏదైమైనా అభిమానుల మధ్య ఈ చర్చ మరికొన్ని రోజులు కొనసాగడం ఖాయం.

# కేకేఆర్ ఇన్నింగ్స్‌కు వరుణుడి ఆటంకం



### కేకేఆర్ ఇన్నింగ్స్‌కు వరుణుడి ఆటంకం

### ఆట నిలిచేసరికి కోల్‌కతా స్కోరు 25/2

### సొంత గడ్డపై తడబడ్డ నైట్ రైడర్స్

### ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసిన గ్జావియర్ బార్ట్‌లెట్

**కోల్‌కతా:** సొంత మైదానంలో విజయంతో బోణీ కొట్టాలనుకున్న కోల్‌కతా నైట్ రైడర్స్ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లేలా ఉన్నాడు. ఇన్నింగ్స్ నాలుగో (3.4) ఓవర్‌లోనే వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. వాతావరణ శాఖ చెప్పినట్టే ఇన్నింగ్స్ మధ్యలో వాన అందుకోగా ఇరుజట్ల ఆటగాళ్లు డగౌట్‌కు పరుగులు తీశారు. మైదానం సిబ్బంది పరుగున వచ్చి పిచ్‌ను, ఔట్ ఫీల్డ్‌ను కవర్లతో కప్పేశారు. అప్పటికి కోల్‌కతా వికెట్ నష్టానికి 25 పరుగులు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న కోల్‌కతా నైట్ రైడర్స్ అంచనా తప్పింది. శుభారంభంతో భారీ స్కోర్ చేయాలనుకున్న ఆ జట్టును ఆదిలోనే పంజాబ్ కింగ్స్ పేసర్ గ్జావియర్ బార్ట్‌లెట్() కష్టాల్లో పడేశాడు. తన మొదటి ఓవర్లోనే రెండు వికెట్లతో కోల్‌కతాను దెబ్బకొట్టాడు. ఆది నుంచి తడబడుతున్న ఫిన్ అలెన్(6)ను ఐదో బంతికి వెనక్కి పంపిన బార్ట్‌లెట్ చివరి బంతికి మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ కామెరూన్ ్ద న్(4)ను ఔట్ చేశాడు. 16 పరుగులకే రెండు బిగ్ వికెట్లు పడిన వేళ అజింక్యా రహానే(8 నాటౌట్), అంగ్‌క్రిష్ రఘువంశీ(7 నాటౌట్)లు ఆచితూచి ఆడారు. 3.4 ఓవర్ వద్ద వర్షం పడే సమయానికి కోల్‌కతా స్కోర్.. 25/1.



# మాజీ భర్త కుటుంబంతో నటాషా సందడి

## హార్దిక్ పాండ్యా ఫ్యామిలీతో ఫొటోలు వైరల్

## విడాకుల తర్వాత అనూహ్య పరిణామం

**ముంబై:** మోడల్, సినిమా నటి నటాషా స్టాంకోవిక్ మరోసారి వార్తల్లో నిలిచింది. భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యా నుంచి విడాకులు తీసుకున్న నటాషా రెండేళ్ల తర్వాత అందర్నీ ఆశ్చర్యపరుస్తూ అతడి కుటుంబాన్ని కలిసింది. హార్దిక్ తల్లి, సోదరి, అన్నయ్య కృనాల్ పాండ్యా, నానమ్మలతో సరదాగా గడిపింది. కుమారుడు అగస్త్యతో కలిసి వడోదరకు వెళ్లిన నటాషా.. తన మాజీ భర్త కుటుంబంతో దిగిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. ఇటీవలే హార్దిక్ నుంచి ఖరీదైన ఎస్‌యూవీ కారును బహుమతిగా అందుకున్న నటాషా ఇప్పుడు అతడి ఫ్యామిలీకి దగ్గరవ్వడం చర్చనీయాంశంగా మారింది. టీమిండియా స్టార్ హార్దిక్ పాండ్యాతో నాలుగేళ్ల వివాహ బంధాన్ని తెంచుకున్న నటాషా స్టాంకోవిక్ కొన్ని రోజులు స్నేహితుడితో కలిసి తిరిగింది. పాండ్యాతో విడిపోయాక తన ఇన్‌స్టాలో టాక్సిక్ రిలేషన్‌షిప్ పోస్ట్‌లతో వైరలైన నటాషా.. వడోదరలో ప్రత్యక్షమవ్వడంతో అసలేం జరుగుతోంది? అనేది తెలియడం లేదు. కుమారుడు అగస్త్యతో పాటు అక్కడ ఆమె తన మాజీ భర్త పాండ్యా కుటుంబాన్ని కలిసింది. 'బరోడా ఎలా ఉన్నావు?' అనే క్యాప్షన్‌తో ఆమె సోషల్ మీడియాలో ఫొటోలను పోస్ట్ చేసింది.







# గాయపడ్డ సింహం..
# ఓ మంచి పాత్రలో కనిపిస్తా

**నటుడు జేడీ చక్రవర్తి**

కమల్ హాసన్ చేసినన్ని పాత్రలు సినీ చరిత్రలోనే ఎవరూ చేసి ఉండరని నటుడు జేడీ చక్రవర్తి అన్నారు. తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రలో కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గాయపడ్డ సింహం' మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో జేడీ చక్రవర్తి కీలకపాత్రలో నటించారు. ఈ సినిమా ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ తన పాత్ర గురించి చెప్పారు. 'నటులందరికీ కమల్ హాసన్ నటనే ఒక బెంచ్‌మార్క్. ఆయన చేసినన్ని పాత్రలు ప్రపంచ సినీ చరిత్రలో ఎవరూ ఇప్పటివరకూ చేయలేదు. ఇకపై కూడా ఆయన్ని బీట్ చేయడం కష్టమే. ఒక నటుడిగా నేను ఆయనకు గీ విషయంలోనూ సరితూగను. ఆయనకు రాని అదృష్టం నాకు ఈ సినిమా రూపంలో దక్కింది. ఇందులో నాది అంత గొప్ప పాత్ర. చాలా వేరియేషన్స్ ఉంటాయి. ఇప్పటివరకూ కమల్ హాసన్ కూడా చేయని పాత్ర ఇది. కెరీర్‌లో చాలామందికి జయాపజయాలు ఉండొచ్చు. కానీ, ప్రతిఒక్కరికీ కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర ఒకటి ఉంటుంది. నాకు 'మనీ', 'అనగనగా ఒక రోజు' చిత్రాలు ఎప్పటికీ ప్రత్యేకమే. మళ్లీ చాలా గీళ్ల తర్వాత ఆ సినిమాల్లో పోషించిన లాంటి పాత్ర వచ్చింది' అని జేడీ చక్రవర్తి చెప్పారు. 'గాయపడ్డ సింహం'లో ఎంతోమంది దర్శకులు నటించారని ఇది దర్శకుల చిత్రమని ఆయన అన్నారు.



# లవ్ ఇన్సూరెన్స్ కంపెనీకి ఓటీటీ పోటీ


లవ్‌టుడే, డ్రాగన్ , డ్యూడ్ సినిమాలతో సూపర్ హిట్స్‌ను ఖాతాలో వేసుకున్నాడు తమిళ యాక్టర్ ప్రదీప్ రంగనాథన్. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ తాజాగా విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రంలో నటిస్తున్నాడు. కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ గీప్రిల్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. థియాట్రికల్ రిలీజ్‌కు ముందే ఈ మూవీకి డిజిటల్ ప్లాట్‌ఫాంలో కూడా మంచి డిమాండ్ గీర్పడింది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోతో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఓటీటీ డీల్ కుదిరినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. నాలుగు వారాల థియాట్రికల్ రన్ తర్వాత మిడ్ మేలో ఈ మూవీ ఓటీటీ డెబ్యూ ఇవ్వనుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే రిలీజ్ చేసిన ట్రైలర్‌లో ప్రపంచం ఎక్కడికో వెళ్లిపోయింది.. మనమిప్పుడు 2040లో ఉన్నాం. కానీ ఒకడు లేని ఒక విషయాన్ని ఉందనే అంటున్నాడు.. ఉందండి.. ఈ లవ్ ఎట్ ఫస్ట్‌సైట్ ఇంకా ఉందండి. అది ఈ అమ్మాయిని చూడగానే అర్థమైంది. తల నుంచి కాలి వేలి వరకు ఒక ఫీలింగ్ వచ్చింది మామ.. అంటూ సాగుతున్న డైలాగ్స్ యూత్ ఫుల్ స్టోరీతో ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు చెబుతున్నాయి. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. ఈ మూవీని రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్లపై ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార తెరకెక్కిస్తోంది. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షారా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

భవిష్యత్‌లో(2040) ప్రేమ ఎలా ఉండబోతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుందని టీజర్‌లో హింట్ ఇచ్చింది విఘ్నేశ్ శివన్ టీం.

## లవ్ ఇన్సూరెన్స్ ప్రేక్షకులకు నచ్చుతుంది: దిల్ రాజు

'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అంటూ ప్రేక్షకులను కొత్త కాన్సెప్ట్ మూవీతో అలరించేందుకు సిద్ధమయ్యారు ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి. వీరిద్దరూ జంటగా నటించిన ఈ చిత్రాన్ని విఘ్నేశ్ శివన్ తెరకెక్కించారు. నయనతార, ఎస్ఎస్ లలిత్ కుమార్ నిర్మించారు. ఈనెల 10న రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు దిల్ రాజు, అనిల్ రావిపూడి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ.. ప్రదీప్ రంగనాథన్ నటించిన 'లవ్ టుడే' ప్రేక్షకులకు నచ్చుతుందని ముందే ఊహించినట్లు తెలిపారు. అందుకే తెలుగులో డబ్ చేయించినట్లు చెప్పారు.





# పెద్ది డిజిటల్ హక్కుల కోసం
# నెట్‌ఫ్లిక్స్ పోటీ

**మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం**

రిలీజ్‌కు ముందే టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టిస్తుంది. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ అంచనాలను మరింత పెంచేలా ఓటీటీ హక్కుల విషయంలో భారీ డీల్ కుదిరినట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'పెద్ది' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం గీకంగా రూ.130 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. తెలుగుతో పాటు ఇతర భాషల హక్కులు కలిపి ఈ డీల్ కుదిరిందని చెబుతున్నారు. ఒక తెలుగు సినిమా కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే ఇంత భారీ మొత్తాన్ని రాబట్టడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఇంకా ఆసక్తికర విషయం గీమిటంటే, సినిమా థియేటర్లలో సాధించే విజయాన్ని బట్టి అదనంగా రూ.20 కోట్ల బోనస్ ఇవ్వాలని కూడా నెట్‌ఫ్లిక్స్ ప్రతిపాదించిందట. అంటే 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిస్తే, మొత్తం డిజిటల్ డీల్ విలువ రూ.150 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది రామ్ చరణ్‌కు ఉన్న గ్లోబల్ మార్కెట్ క్రేజ్‌ను మరోసారి నిరూపిస్తోందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సంగీతాన్ని ఆస్కార్ విజేత గీఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఈ కాంబినేషన్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుని, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్ చరణ్ 'పెద్ది పహిల్వాన్'గా, అలాగే క్రికెటర్‌గా రెండు భిన్నమైన షేడ్స్‌లో కనిపించబోతున్నాడు. నటన, బాడీ లాంగ్వేజ్ పరంగా ఇది ఆయన కెరీర్‌లో మరో కొత్త ఛాలెంజ్‌గా భావిస్తున్నారు అభిమానులు. ఈ చిత్రం గీప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, థియేటర్లలో విడుదలైన నాలుగు వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. మొత్తంగా, రిలీజ్‌కు ముందే భారీ డీల్‌తో 'పెద్ది' సినిమా ట్రేడ్ వర్గాల్లోనే కాకుండా అభిమానుల్లోనూ భారీ హైప్ క్రియేట్ చేస్తోంది.




# వారాణాసిలో మరో బాలీవుడ్ నటి?

మహేష్ బాబు హీరోగా రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న అడ్వెంచర్ ఎపిక్ 'వారణాసి'. ఈ చిత్రాన్ని రాజమౌళి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తుండగా, ఆర్ మాధవన్ కూడా ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీపై రోజుకో ఆసక్తికర వార్త బయటకు వస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో వేసిన భారీ వారణాసి సెట్‌లో మహేష్‌బాబు (రుద్ర), ప్రియాంక చోప్రా (మందాకిని)పై కీలక సన్నివేశాలను రాజమౌళి చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ ముగియగానే ఒక గ్రాండ్ సాంగ్ షూటింగ్ జరగనుందని, అందులో మహేష్ బాబు సరసన నటించేందుకు మరో బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌ను చిత్రబృందం సంప్రదించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రియాంక చోప్రా తన పాత్ర కోసం ఒక అదిరిపోయే డ్యాన్స్ నెంబర్ ఉండాలని కోరగా, ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ఇక హాలీవుడ్ స్థాయి విజువల్స్ కోసం అంటార్కిటికా వంటి లొకేషన్లలో కూడా షూటింగ్ జరిపిన జక్కన్న, ఈ స్పెషల్ సాంగ్‌ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దబోతున్నారట. గీప్రిల్ 7, 2027న ఉగాది కానుకగా విడుదల కాబోతున్న ఈ చిత్రం, భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



Printed, Published and Owned by **RAVU RAJITHA,** Printed at **KAKATHIYA PRINTERS,** LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS,** Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684,** Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com